



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక





సంపుటి: 3 సంచిక: 223, పేజీలు - 09

శనివారం, నవంబర్ 18, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# తెలంగాణ ప్రజలకు 'అభయహస్తం'

- కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల
- ప్రజాకర్షక పథకాలతో మేనిఫెస్టో
- విడుదల చేసిన మల్లికార్జున ఖర్గే
- అమ్మాయి పెళ్లికి రూ. లక్ష, తులం బంగారం
- విద్యార్థినులకు స్కూటీ, కాంగ్రెస్ మేనిఫెస్టోలో కీలక హామీలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ వ్యూహాలకు పదును పెడుతుంది. పోలింగ్‌కు మరో 13 రోజులు మాత్రమే ఉండటంతో ప్రచారంలో దూసుకెళ్తుంది. ఇక ఆరు గ్యారంటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హస్తం పార్టీ వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తుంది. మహాలక్ష్మి స్కీమ్, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పేరుతో ఆరు గ్యారంటీలను ప్రకటించిన కాంగ్రెస్.. తాజాగా ఎన్నికల మేనిఫెస్టోను కూడా విడుదల చేసింది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గాంధీ భవన్‌లో మేనిఫెస్టోను విడుదల చేశారు. 42 పేజీలతో 66 ప్రధాన హామీలతో ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. మేనిఫెస్టోలో పలు ప్రజాకర్షక పథకాలను పొందుపరిచారు.తాము అందరికీ లబ్ధి చేకూరేలా పీపుల్స్ మేనిఫెస్టో రూపొందించినట్లు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ మేనిఫెస్టో కాంగ్రెస్‌కు భవద్గీత, ఖురాన్, బైబిల్ అని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి ర్గాగానే ప్రతీ హామీని అమలు చేస్తామని అన్నారు. రాష్ట్ర సంపదను పేదలకు పంచేలా మేనిఫెస్టోను రూపొందించినట్లు చెప్పారు.మహిళలను ఆకట్టుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను గుప్పించింది. కర్ణాటక తరహాలో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చింది. అంతే కాకుండా కళ్యాణమస్తు పథకంలో భాగంగా ఆడబిడ్డల వివాహానికి లక్ష రూపాలయ ఆర్థిక సాయంతోపాటు ఇందిరమ్మ కానుకగా తులం బంగారం ఇస్తామని హస్తం పార్టీ మేనిఫెస్టోలో పేర్కొంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1న గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఏప్రిల్ ఒకటిన గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేస్తామని తేదీలతో సహా మేనిఫెస్టోలో పేర్కొనడం గమనార్హం. జూన్ 1న గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలకు నోటిఫికేషన్ వెల్లడిస్తామని తెలిపింది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు విడతల్లో 2 లక్షల ఉద్యోగాలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు.

6లో ▶

# నేనెప్పుడూ గార్బా డ్యాన్స్ చేయలేదు

- అలాంటి వీడియోలు చాలా ప్రమాదకరం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** డీప్‌ఫేక్ టెక్నాలజీపై ప్రధాని నరేంద్ర మోదీ అసహనం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీని ఇలా దుర్వినియోగం చేస్తున్నారని మండి పడ్డారు. ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే దీనిపై ఇప్పటికే చాట్ జిపిటీ టీమ్‌తో మాట్లాడినట్టు వెల్లడించారు. డీప్‌ఫేక్ టెక్నాలజీని సీరియస్‌గా తీసుకోవాలని, అలాంటి వీడియోలను సర్క్యులేట్ చేసిన వాళ్లకి వార్నింగ్ ఇవ్వాలని సూచించారు ప్రధాని. టెక్నాలజీని కాస్త బాధ్యతగా వినియోగించుకోవాల్సిన అవసరముందని స్పష్టం చేశారు.

"ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీ ఇప్పుడిప్పుడే జోరందుకుంటోంది. ఇలాంటి సమయంలో టెక్నాలజీని ఇలా దుర్వినియోగం చేయడం సరికాదు. సరైన విధంగా దీన్ని వాడుకోవాలి. మీడియా కూడా ప్రజల్లో ఈ టెక్నాలజీపై అవగాహన కల్పించాలనీ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ డీప్‌ఫేక్ వీడియో కూడా వైరల్ అయింది. ఆయన ఓ మహిళతో కలిసి గార్బా డ్యాన్స్ చేస్తున్నట్టుగా ఓ వీడియో క్రియేట్ చేశారు. ఈ వీడియోపైనా స్పందించిన మోదీ "ఇది నిజమే అన్నట్టుగా ఉంది" అని అన్నారు. తాను ఎప్పుడూ గార్బా డ్యాన్స్ చేయలేదని వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీని పోలి ఉన్న వ్యక్తిని కాస్త అటూ ఇటూ మార్చి వీడియో పోస్ట్ చేశారు. అచ్చం ప్రధాని మోదీ డ్యాన్స్ చేస్తున్నట్టుగానే కనిపించింది.

### సంచలనమైన వీడియోలు..

సినీనటి రష్మిక మందన్న డీప్‌ఫేక్ వీడియో వైరల్ అవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ తరవాత నటి కాజోల్ వీడియో కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. దీనిపై ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టారు.

6లో ▶



# గతంలో నన్ను బాధ పెట్టారు

- సీఎం కేసీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు

- కాంగ్రెస్ దోకాబాజ్ పార్టీ అని, ఉన్న తెలంగాణను ఊడగొట్టి ఇక్కడి ప్రజలను ఏడిపించిందన్న సీఎం
- తెలంగాణ ఉద్యమానికి, ప్రజలకు, వ్యక్తిగతంగా తనకు కరీంనగర్ ఎన్నో విజయాలు అందించిందన్న కేసీఆర్
- 1969లో ఉద్యమం చేస్తే 400 మందిని కాల్చి చంపిన పార్టీ కాంగ్రెస్ అంటూ మండిపాటు

**హుజూరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికలు రాగానే ప్రజలు ఆగం కావొద్దని, పరిణతితో ఆలోచించి రాయి ఏదో, రత్నం ఏదో తెలుసుకోవాలని సీఎం కేసీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్, హుజూరాబాద్ ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో అడ్డగోలు జమాబందీలు జరుగుతుంటాయని, ప్రజలు ఎన్నికల్లో నిలబడింది ఎవరు?, అభ్యర్థి గుణగణాలు, పార్టీల చరిత్ర వంటి వాటిని చూసి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. 'గతంలో నన్ను బాధ పెట్టారు. ఈసారి అలా జరగకూడదు. పాలిచ్చే బర్రెను వదిలిపెట్టి ఎవరైనా దున్నపోతును తెచ్చుకుంటారా.? బీఆర్ఎస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి.' అని పేర్కొన్నారు.

### కాంగ్రెస్ పై విమర్శలు

ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్ పార్టీ అని, వారు అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామని అంటున్నారని, ధరణి పోతే మీకు రైతు బంధు ఎలా వస్తుందని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. ధరణి తీసేసి

6లో ▶

# చంద్రబాబు ఎప్పుడూ మంచి చేసి సీఎం కాలేదు

- భూ హక్కు పత్రాల పంపిణీలో సీఎం జగన్ విమర్శలు



**ఏలూరు (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో భూ తగాదాలకు పరిష్కారం చూపిస్తూ, రికార్డులు అప్ డేట్ చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడులో భూ యాజమాన్య హక్కుల పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,463.82 ఎకరాలను వ్యవసాయం కోసం కొత్తగా 42,307 మందికి డీకేటీ పట్టాలను పంపిణీ చేశారు. నిరుపేదలకు భూముల పంపిణీని ప్రారయిభించడం సహా అసైన్డ్ భూములకు యయిజమాన్య హక్కులు కల్పించడం, లంక భూములకు పట్టాలు సైతం అందజేశారు. చుక్కల భూములు, షరతుల గల పట్టా భూములు, సర్వీస్ ఈనాం భూములను 22 ఏ జాబితా నుంచి తొలగించడం, భూ కొనుగోలు పథకం కింద ఇచ్చిన భూమియిలపై హక్కుల కల్పన, గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీని సీఎం చేపట్టారు. శ్మశాన వాటికలు లేని దళిత వాడల కోసం రాష్ట్రంలో 1,563 గ్రామాల్లో 951 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. సామాజిక న్యాయాన్ని ఓ విధానంలా అమలు చేస్తున్నామని సీఎం జగన్

6లో ▶

# జనసేన, బీజేపీ కలిసే పోటీ

- పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళ్తాయి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. ఏపీలో జనసేనతో పొత్తులో ఉన్నామని స్పష్టం చేశారు. అయితే టీడీపీతో పొత్తు ఇతర అంశాలపై బీజేపీ అగ్రనాయకత్వం ఎన్నికలకు ముందు నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. వైసీపీ అవినీతి, అక్రమాలు, అరాచకాలపై పోరాటం చేస్తామని దగ్గుబాటి పురంధేశ్వరి వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో దగ్గుబాటి పురంధేశ్వరి శుక్రవారం పర్యటించారు. ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసి కక్ష పూరిత రాజకీయాలతో కాలం గడుపుతోందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు విమర్శించారు.

# తెలంగాణ ఒకే కుటుంబం కోసం కాదు

- కేసీఆర్, కేటీఆర్‌లకు రాహుల్ గాంధీ చురకలు
- ప్రగతి భవన్ పేరు మారుస్తామంటూ రాహుల్ గాంధీ సంచలనం



**వరంగల్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. శుక్రవారం వరంగల్ జిల్లాలో పర్యటించిన రాహుల్ గాంధీ పినపాక, నర్సంపేట బహిరంగ సభల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకే కుటుంబం కోసం తెలంగాణ ఇవ్వలేదని ప్రజల కోరిక మేరకు ప్రత్యేక రాష్ట్ర ఇచ్చామని రాహుల్ పేర్కొన్నారు. ఈసారి ప్రజా ప్రభుత్వం రావడం ఖాయమని వ్యాఖ్యానించారు. ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు నడుస్తున్న రోడ్లు కాంగ్రెస్ వేసినవేననే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందని కేసీఆర్, కేటీఆర్ లు అడుగుతున్నారు.. వారిద్దరూ నడుస్తున్న రోడ్లు కాంగ్రెస్ వేసినవి కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ చదవిని స్కూళ్లు, కాలేజీలు కూడా కాంగ్రెస్ పార్టీ కట్టినవేనని రాహుల్ చురకలంటించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ రాకముందే హైదరాబాద్‌ను కాంగ్రెస్ ఐటీ కేపిటల్ చేసిందన్నారు రాహుల్ గాంధీ. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు దొరల తెలంగా.. ప్రజలకు తెలంగాణకు మధ్య జరుగుతున్న పోరాటంగా రాహుల్ అభివర్ణించారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రతిపనిలోనూ

6లో ▶

# చిన్న పార్టీలు ఏ మేరకు ఓట్లు చీల్చనున్నాయి?

- చిన్న పార్టీలతో ఎవరికి లాభం, ఎవరికి నష్టం
- చిన్న పార్టీలంటేనే అభ్యర్థులో ఆందోళన
- సీపిఐ, సీపీఎం, బీఎస్పీ పార్టీలు ఫలితాలను తారుమారు చేయడంలో కీలకం కానున్నాయా
- పోటీలో లేని వైఎస్ఆర్ టీపి, ప్రజాశాంతి పార్టీలు
- మరి జనసేన మాటేమిటి.?

6లో ▶



# తెలంగాణలో కమల పువ్వు రాజ్యం

- బీఆర్ఎస్, కాంగ్రెస్ లపై బండి విమర్శలు
- బీఆర్ఎస్ గుడిని మింగితే, కాంగ్రెస్ గుడిని, గుడిలోని లింగాన్ని మింగుతుంది
- ఏ హామీ నెరవేర్చారని కేసీఆర్‌కు ఓటు వేయాలని బండి సంజయ్ ప్రశ్న



**మహబూబ్ నగర్ (ప్రశ్న న్యూస్)** తాము ప్రజల కోసం కొట్లాడామని, మీకోసం కొట్లాడితే తమపై రాళ్ల దాడి చేశారని, పోలీసులతో కొట్టించారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. మహబూబ్ నగర్‌లో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ వారు

6లో ▶

## ప్రతి వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలి

### - జిల్లా వ్యయ పరిశీకులు



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** సాధారణ ఎన్నికల్లో 2023 లో భాగంగా జిల్లా వ్యయ పరిశీలకులు, శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గం లోని శివంపేట్ మండలం , శభాష్ పల్లి వద్ద ఎస్ ఎస్ టి బృందాన్ని సందర్శించారు , ప్రత్యేక నిఘా కోసం ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టి , ఎఫ్ ఎస్ టి టీంలు ప్రతి వాహనాని కచ్చితంగా పరిశీలించాలని అన్నారు. శివంపేట్ మండలం , దొంతి, గుండ్లపల్లి గ్రామాల్లో పర్యటించి ఓటింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కౌడిపల్లి మండలం , వెంకట్రావుపేట గ్రామంలో వ్యయ పరిశీలకుల పర్యటించారు ఓటరు స్లిప్పుల పంపిణీ, సంబంధిచిన వివరాలు , గ్రామంలో పోలింగ్ బూత్ స్థలంపై గ్రామస్థులతో చర్చించారు .గ్రామా ప్రజలు ,యువకుల తో మాట్లాడుతూ, సి -విజిల్, 1950 ,టోల్ ఫ్రీ నంబర్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. సి - విజిల్ ను ప్రజలు వినియోగించుకోవాలని ,ఎన్నికల్లో ప్రలోభాల కు గురిచేస్తే ఈ ఆప్ లో పిర్యాదు చేయవచ్చని ,పిర్యాదు చేసినవారి వివరాలు బయటకు రాకుండా గోప్యంగా ఉంటాయి అని తెలిపారు. తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో లైజన్ అధికారి పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి, ఎస్ ఎస్ టి టీం సభ్యులు , ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం కేసిఆర్ కి కంటోన్మెంట్ పై

# వివక్ష కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** కంటోన్మెంట్ నియోజకవర్గం పై సీఎం కేసిఆర్ సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్ర కిషన్ రెడ్డి ఆరోపించారు.ఫామ్ హౌస్ సీఎం కావాలా, ప్రజల్లో ఉండే సీఎం కావాలా ఒకసారి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గం ఆరో వార్డు సీతారాం పురంలో బిజెపి అభ్యర్థి శ్రీ గణేష్ తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. మోసాలు చేస్తూ ప్రాజెక్టుల నిర్మాణం చేసిన కేసీఆర్ కోట్ల రూపాయలు కొల్లగొట్టారని ఆరోపించారు. కంటోన్మెంట్ నియోజకవర్గము నుండి పన్నుల రూపంలో (టిపిటి) ఆదాయాన్ని తీసుకుంటున్న ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధిని మరిచిందని ఎద్దేవా చేశారు. డబల్ బెడ్ రూమ్ లు ఇస్తా అని చెప్పి పేదలను మోసం చేసి, పెన్షన్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. స్థానిక రామన్నకుంటను బాగు చేస్తామని ఎళ్లు గడిచినా కూడా అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితి నియోజకవర్గంలో నెలకొందన్నారు.కోట్ల రూపాయలతో ప్రగతి భవన నిర్మించుకున్న కేసీఆర్ 2 బిహెచ్కె నిర్మాణంలో మాత్రం అలసత్వం వహించి పేదలను మోసం చేశారు. తన పిల్లలకు రాజకీయ పదవులు కట్టబెట్టిన కేసిఆర్,పేద ప్రజలు ఉపాధి ఉద్యోగులు కల్పించడంలో చిత్తశుద్ధి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతుందని బిజెపి వస్తే బీసీ నీ సీఎం చేస్తా అని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కేసిఆర్ ను ఫాం హౌస్ కి పరిమితం చేయాలంటే బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. కిషన్ రెడ్డి సమక్షంలో తెలంగాణ జాగృతి కంటోన్మెంట్ అధ్యక్షురాలు, ఏడు వార్డు స్థానిక మహిళా నాయకురాలు నాగినెని సరిత టిఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీ కండువను కప్పుకున్నారు.ఏళ్లు తరబడిగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన తనకు అన్యాయం చేశారని, నిన్న గాక మొన్న వచ్చిన వారికి పెద్ద పీఠం వేస్తూ,ఉద్యమ సమయంలో ప్రాణాలను తెగించిన వారికి బిఆరెఎస్ లో ఇచ్చే ప్రాధాన్యతను తలచుకుంటే నిత్యం నరకం అనుభవించాను అని ఆవేదన ను వ్యక్తపరిచారు. బిజెపి అభ్యర్థి ఎమ్మెల్యే అయ్యేందుకు తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా వివరించారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియలు అధికార లాంఛనాలతో నిర్వహించలేదు కాబట్టే రాష్ట్ర ప్రభుత్వం,తన కూతురు లాస్య నందితకు టికెట్ కేటాయించి చేతులు దులుపుకుందని బిజెపి అభ్యర్థి శ్రీ గణేష్ ఆరోపించారు. కార్పొరేటర్ గా ప్రజలకు సేవ చేయండి అభ్యర్థికి టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వడాన్ని ఆయన తప్పు పట్టారు.సాయన్న సానిభూతి ఎన్నికల్లో పనిచేస్తుందని లాస్యకు టికెట్ ఇచ్చారని విమర్శించారు. బిజెపి పార్టీ లో కష్టపడి పని చేస్తే సముచిత స్థానాలు వస్తాయని,క్రమశిక్షణ,నిబద్ధత,సిద్దాంతాలు, భావజాలం కల్గిన ఏకైక పార్టీ బిజెపి పార్టీ.శ్రీ గణేష్ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అనేక సామాజిక సేవలు అందించారు ఎస్జీఎస్ అధినేత శ్రీ గణేష్.ప్రజల మధ్య నిత్యము నిలిచే అభ్యర్థికి టికెట్ రావడం సంతోషంగా ఉందని బోర్డు మాజీ ఉపాధ్యక్షులు నర్మదా



మల్లికార్జున్ స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేస్తూ ప్రజల మధ్య ఉండే అభ్యర్థిని ఏన్నుకుంటే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా వివరించారు మీ కష్టాలలో పాలుపంచుకునే నాయకుడు శ్రీ గణేష్ అని, కేంద్రంలో బిజెపి అధికారంలో కంటోన్మెంట్ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంది కావలసిన నిధులను కేంద్రం నుండి తీసుకువచ్చి ఇక్కడ అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ మెంబర్ రామకృష్ణ, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు నర్మదా,సదా కేశవ్ రెడ్డి, జంపన్న ప్రతాప్,బిజెపి సీనియర్ నాయకులు భానుక మల్లికార్జున్,బాణాల శ్రీనివాస్ రెడ్డి,జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు పరుశురాం, రాము స్థానిక బిజెపి కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి సీనియర్ నాయకులు



**అంబర్ పేట( ప్రశ్న న్యూస్)** అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో మంత్రి హరీష్ రావు సమక్షంలో బిజెపిలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ వనం రమేష్, వనం మాలతి దంపతులు, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి కార్యదర్శి కత్తుల సుదర్శన్ రావు, బిజెపి పార్టీకి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పి. గెలవయ్య తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ప్రభుత్వం బీజేపీదే - ఎంపి అరవింద్

**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం రామడుగు గ్రామం నుండి బిజెపి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి దినేష్ కులాచారి ప్రచారానికి నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏమిస్తుందో ప్రజలకు అడగండి రైతు బంధు అని చెప్పి పదివేలు ఇస్తూ వీధి వీధినా బెల్ట్ షాపులు పెట్టి 12,000 లాక్కుంటుంది బ్రాందీ విస్కీ విచ్చలవిడిగా అమ్మి లెక్కకులేని ఆదాయం సంపాదిస్తూ రైతులకు ఏదో దానం ధర్మంగా 10,000 ఇస్తుంది నేను రైతుల పక్షపాతిన ని మీకు తెలుసు ఎందుకంటే బాండ్ పేపర్ రాసిఇచ్చిన ప్రకారం పసుపు బోర్డ్ తెచ్చాను ఇప్పుడు పదివేలు దర అయింది పసుపు రైతులకు మద్దతు ధర 20,000 వచ్చేలాగా ప్రయత్నం చేస్తాను మరి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేస్తుందో అడగండి షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని ఇంతవరకు దాని ముచ్చట ఎత్తని కెసిఆర్ కూతురు మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత ఇప్పటివరకు షుగర్ ఫ్యాక్టరీ తెరిపించే ప్రయత్నం కూడా చేయలేదు వచ్చేది మా ప్రభుత్వమే జాగ్రత్త సుమా అని కేసిఆర్



కుటుంబాన్ని హెచ్చరించారు. విశ్వ గురువుల తయారవుతున్న మన భారత్ ను పాతాళం తొక్కలని కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు ఒకటే కోమటిరెడ్డి వెంకటరెడ్డి మొన్న టీవీలో చెప్పారు మా ప్రభుత్వం వస్తే వస్తాం లేకుంటే పార్టీ నుంచి వెళ్ళిపోతాం అని అన్నారు. ఆలోచించండి ఎవరికిఓటు వేయాలో ఆలోచించి బిజెపికి ఓటేయండి ఒక్కసారి అవకాశం ఇచ్చి మా ప్రభుత్వం ఏం చేస్తుందో ఒక్కటే సారి చూడండి అని ఎంపీ అరవింద్ అన్నారు.ఈ కార్యక్రమంలో



డిచ్పల్లి ఎంపీపీ గద్దె భూమన్న, ధర్పల్లి మండల బిజెపి అధ్యక్షుడు లోలం గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి జిర్ర మైపాల్ యాదవ్, కరక బాల్రెడ్డి, కరక గంగారెడ్డి, రాజేందర్ గౌడ్, చెలిమేల నవీన్, బాడిద రెడ్డి, చిలుక మహేష్, మేతరి నారాయణ, పాల్తి దాసు, దుబ్బాక నరేష్ గౌడ్, సేవాలాల్ నాయక్, సదానంద్ గౌడ్, దుబ్బాక రాజమల్లు,శ్రీనివాస్,బాను,వినోద్, పి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

## ఘణంగా సదర్ ఉత్సవాలు



**అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్)** బల్కంపేట్ లో సదర్ ఉత్సవాలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. సందర్ ఉత్సవాల సందర్భంగా ప్రధాన మార్గాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి డీజే సౌండ్ తో హోరెత్తించగా అలంకరించిన దున్నపోతుల విన్యాసాలు చూపరులను అలరించాయి. ఈ ఉత్సవాలు దున్నపోతుల సదర్ రామేశ్వరం సత్యనారాయణ ఆధర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించబడగా బల్కంపేట ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి సదర్ ఉత్సవాలను జయప్రదం చేశారు ఈ సందర్భంగా రామేశ్వరం సత్యనారాయణ సతీష్ ప్రజలకు హృదయపూర్వక దన్యవాధాలు తెలిపారు

## డిసెంబర్ 3న భారీ మెజారిటీతో బండారి లక్ష్మారెడ్డి విజయం తథ్యం

### : కోండ్రోన్ పల్లి గిరిబాబు మహారాజ్



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి రామంతపూర్ డివిజన్ లోని పలు కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో భాగంగా ఓల్డ్ రామంతపూర్ చేరుకున్న బండారి లక్ష్మారెడ్డి మలిదశ ఉద్యమ కారుడు బైగాళ్ళ.జంగయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారిని కలిసి వారికి ధైర్యం ఇచ్చి వారికి అండగా ఉంటానని చెప్పారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ముత్యాల సందయ్య సతీమణి అనారోగ్యంతో ఇబ్బంది పడుతుంటే వారి ఇంటికి కూడా వెళ్లి వారికి అండగా ఉంటానని బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం లో ఎస్సీ సామాజిక వర్గానికి తను ఎల్లవేళలా వారి ప్రగతి కోసం అండదడగా ఉంటానని చెప్తూ డప్పుతో దరివేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ, గంధం నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు ఎండీ. ముస్తాక్ ,పార్టీ సీనియర్ నాయకులు సర్వ బాబు యాదవ్ , శ్రీకాంత్ గౌడ్, ముత్యాల నరసింహ, నరసింహ రెడ్డి, కొండ్రోన్ పల్లి గిరిబాబు, వేముల చిన్న, అశోక్ , పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విజయోత్సవ ర్యాలీని తలపించిన బండారి లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం

### గులాబీమయమైన రామంతపూర్ డివిజన్



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా ప్రచారంలో స్పీడ్ పెంచిన బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ సర్కిల్లోని రామంతపూర్ డివిజన్ లో,వాసవి నగర్, కామాక్షిపురం, వివేక్ నగర్, శ్రీనివాసపురం ఈస్ట్, ఓల్డ్ రామంతాపుర్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ భారీ ఎత్తున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలు కాలనీల ప్రజలు జనసంద్రంగా తరలివచ్చి, పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ నేథ్యంలో బండారి లక్ష్మారెడ్డి కి రామంతాపూర్ డివిజన్ ప్రజలు వీర తిలకం దిద్ది, మంగళ హారతులతో విజయోస్తు అంటు దీవించారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి ఇంటింటి కి తిరుగుతూ ప్రచారం చేస్తూ, ప్రభుత్వ పథకాలను, కేసీఆర్ బీమా-ప్రతీ ఇంటికి ధీమాను, మేనిఫెస్టోను ప్రజలకు స్పష్టంగా వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. ప్రజాదరణతో ముందుకు సాగుతూ, చిరు వ్యాపారులను కలుసి, బట్టల షాపులో మిషిన్ కుట్టి, హోటల్లో పూరీలు వేసి, మీ పనిలో సాయపడతానంటూ, వారి ఓట్లు తనకు వెయ్యాలని అభ్యర్ధించారు.ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ పాదయాత్రలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలికను కిడ్నాప్...

## నలుగురు వ్యక్తుల సామూహిక లైంగిక దాడి

**లక్నో :** నలుగురు వ్యక్తులు ఒక బాలికను కిడ్నాప్ చేశారు. నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. 12 ఏళ్ల బాలికను నలుగురు వ్యక్తులు ఇంటి నుంచి కిడ్నాప్ చేశారు. కిలోమీటరు దూరంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ ఆ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న బాలికను గుర్తించిన కొందరు పోలీసులకు సమాచారం ఇచ్చారు.కాగా, బాధిత బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ముగ్గురు వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేసింది. పెళ్లి చేసుకోవాలని ఒక వ్యక్తి తన కుమార్తెను బలవంతం చేస్తున్నాడని ఆరోపించింది. బాధిత బాలిక స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. నలుగురు నిందితుల్లో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మరో ఇద్దరు నిందితుల కోసం వెతుకుతున్నట్లు వివరించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## బాగ్ లింగంపల్లిలో సీపీఐ(ఎం) గడపగడపకు ప్రచారం



**ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజా సమస్యలపై మరిన్ని పోరాటాలు సేవ కార్యక్రమాలు చేయడానికి తనకు అమూల్యమైన ఓటు వేసి సీపీఐ(ఎం) ముషీరాబాద్ అభ్యర్థి దశరథ్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) నాయకులు రాములు ప్రజలను కోరారు. రాములు ఆధ్వర్యంలో గురువారం నియోజక వర్గంలోని బాగ్ లింగంపల్లి సరోజిని నగర్ లో పాదయాత్ర చేస్తూ



గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) ప్రజా సమస్యలపై, ఉద్యోగులు, కార్మికుల వేతనాలు, హక్కుల కోసం అనేక పోరాటాలు జరిపి విజయాలు సాధించిందని గుర్తు చేశారు. అలాగే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి, ప్రజాసమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎం.దశరథ్ ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

# విద్యుత్ షాక్‌తో మహిళకు గాయాలు

## - తృటిలో తప్పిన ప్రమాదం



**పత్తికొండ** విద్యుత్ షాక్ తగిలి గాయాలైన సంఘటన పత్తికొండ పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పత్తికొండ కి చెందిన వంట నిర్వాహకులు ఈరమ్మ, చక్కరాళ్ల రహదారిలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో గ్రైండర్ మిక్సీ విద్యుత్ షాక్ తగిలి తీవ్రగాయాలు కాగా తృటిలో ప్రాణాపాయం తప్పింది. దీంతో ఆమెను వెంటనే పత్తికొండ ప్రభుత్వ దవాఖానకు తరలించి వైద్య చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం పట్టణంలో ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అనంతరం వంట నిర్వాహకులు మాట్లాడుతూ, గతంలో రెండు మూడు సార్లు కూడా ఇలా జరిగింది. 15 రోజుల నుంచి ప్రిన్సిపాల్ కి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న మా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డుపమాదంలో మహిళ మృతి



**బద్వేలు** బద్వేల్ నెల్లూరు జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చెన్నంపల్లె వద్ద రోడ్డు దాటుతున్న వెంకట సుబ్బమ్మ అనే మహిళ పైకి దూసుకెళ్లిన లారీ..అక్కడికి అక్కడే మృతిచెందిన మహిళ. ఆరు సంవత్సరాల క్రితం వెంకటసుబ్బమ్మ భర్త అనారోగ్యంతో మృతి,తల్లిదండ్రులు మృతి చెందడంతో అనాదలుగా మిగిలిన ఇద్దరు పిల్లలు.ఈ సంఘటనపై బద్వేలు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు మృతదేహాన్ని బద్వేలు ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు

# వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి రథోత్సవం





**తిరుపతి** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శుక్రవారం ఉదయం రథోత్సవం కన్నులపండుగగా జరిగింది. ఉదయం 8.40 గంటలకు రథోత్సవం మొదలై ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించే వేళలో ఆ తల్లిని సేవించిన భక్తుల కోరికలు సిద్ధిస్తాయని విశ్వాసం. రథోత్సవం ఉత్సవం మాత్రమే కాదు. భక్తుల హృదయక్షేత్రాలలో తాత్త్వికబీజాలు విత్తే ఒక యజ్ఞం. సింగారించిన పాలకడలి గారాలపట్టిని దర్శించిన వారికి జన్మాదిదుఃఖాలు నశించి, మోక్షం లభిస్తుంది. రథోత్సవం అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి రథమండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేశారు. అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకారం చేశారు.

## 20న జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపిక పోటీలు ...

**నంద్యాల** ఈ నెల 20 వ తేదీన సోమవారం జడ్పీహెచ్ఎస్ స్కూల్ పలుకూరు నందు నంద్యాల జిల్లా స్థాయి అండర్ 17 ఎ 19 బాల బాలికల విభాగంలో షూటింగ్ బాల్ ఎంపిక పోటీలనునిర్వహిస్తున్నట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి బి.నరేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 9 నుంచి 11 వరకు బాపట్ల జిల్లా లో జరిగే 42వ అండర్ 19 రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు నంద్యాల జిల్లా తరఫున ప్రాతినిథ్యం వహిస్తారు. మరిన్ని వివరాలకు 8639298051,9160730288 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ఫలించనున్న బిసి సీఎం నినాద అస్త్రం...

**రంగా రెడ్డి** తెలంగాణ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో,జిహెచ్ఎంసి ఎన్నికల్లో బలపడిన భాజపా సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో పకడ్బందీ, వ్యూహాలు రచించడం తద్వారా ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ప్రత్యర్థులకు చుక్కలు చూపించే విధంగా పన్నాగంలో ఉన్నా రని రాజకీయ విశ్లేషకులు గుసగుసలాడుతున్నారు. ఎత్తుగడలతో ఎలాగైనా తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకున్న సంకల్పం ఆ పార్టీ దృఢ సంకల్పమని స్పష్టమౌతుంది . దానికి అన్ని అస్త్ర,శస్త్ర ఉపాయాలు, పన్నాగాల, ప్రజా క్షేత్రానికి దగ్గర అయ్యే మార్గాలను ఎంచుకుంటున్నారు. అందులో భాగంగా ఇటీవల జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ రెండు సమావేశాలు ఆ పార్టీకి మంచి మైలేజ్ ఇచ్చాయని చెప్పవచ్చు . ఆ పార్టీ శ్రేణులు అందరిలో కొత్త ఆశలు చిగురించాయి ఇది జనం మాట. మొత్తానికి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నుంచి అందెల శ్రీరాములుయాదవ్, ఇబ్రహీంపట్నం నుంచి నోముల దయానంద్ గౌడ్ ఎల్బీనగర్ నుంచి సామ రంగారెడ్డి కరుడుగట్టిన బిజెపి సీనియర్ నాయకులు ఈ ఎన్నికల్లో బరిలో నిలిచి ప్రచారంలో అందరికంటే ముందు అలర్ట్ గా ఉన్నారని సమాచారం.

వీరు ప్రతినిత్యం అహోరాత్రులు తమ విజయం కోసం పరితపిస్తూ నిర్విరామంగా కష్టపడుతున్నారు . బీసీ ఎస్సీ, ఎస్టీ వర్గాలు, ఉద్యోగులు, ని నిరుద్యోగులు,యువత మద్దతు కూడగట్టేందుకు గట్టి ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతిరోజు సంధ్య సమయము నుండి మొదలుకొని సాయంత్రం చివరి వరకు వీరి ప్రచార కార్యక్రమం జోరుగా, హోరుగాకొనసాగుతూ.. ప్రజల ఆదరణను చూరగొంటున్నట్టు ప్రచారం నడుస్తోంది... పార్టీ అగ్ర నాయకుల మరో రెండు,మూడు,పర్యాయాలు హైదరాబాదులో సభలు నిర్వహిస్తే , అటు తరువాత పార్టీ మేనిఫెస్టో గనక ప్రకటిస్తే రాబోయే 10 రోజుల్లో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ఎన్నికల ఫలితాలు తారుమారయ్యే పరిస్థితి కనబడుతుందని బిసి సామాజిక వర్గానికి చెందిన రాజకీయ మేధావులు, విద్యావేత్తలు, ఉద్యోగులు నిరుద్యోగులు యావత్ బహుజన సమాజం పలువురు భావిస్తోంది.

# ప్రతి గడపలో సంక్షేమ పరవళ్ళు...

## - ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి...



**నంద్యాల** నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ని 33 వ వార్డు జ్ఞానాపురం నందు 176వ రోజు శుక్రవారం ఉదయం 7 గంటల నుండి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వార్డు కౌన్సిలర్ ఎద్దు మనోరంజని వార్డు ఇంచార్జ్ ఎద్దు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులతో ఆప్యాయంగా పలకరిస్తూ అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకుంటూ వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది జగనన్న ప్రభుత్వంలో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాతో పాటు సంక్షేమ పథకాలు కూడా సంతృప్తిగా వస్తున్నాయని ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈసందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం చేపట్టడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ ఫలాలు ప్రజలకు ఏ రీతిలో అందుతున్నాయి, ఎంత మంది తీసుకుంటున్నారు, పథకాలు ద్వారా ఎంత మంది లబ్ది పొందుతున్నారు, అన్న విషయాలపై ప్రజల ను అడిగి తెలుసుకోవడం జరిగింది అన్నారు ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతుందని.అదేవిధంగా ప్రజలకు కావలసిన ధృవీకరణ పత్రాలు కోసం వివిధ రకాల కార్యాలయాలు చుట్టూ తిరగకుండా తమ తమ పరిధిలో ఉన్న సచివాలయాలలోనే ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ప్రజలకు ఏ సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే వెనువెంటనే పరిష్కరించేందుకు మీకు నేను కృషి చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే తెలియజేశారు... ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కలాం భాష, సచివాలయ కన్వీనర్ దాల్మిల్ అమీర్, వైసిపి నాయకులు దేవ నగర్ బాషా, భాస్కర్ రెడ్డి అనిల్ అమృత రాజ్, రామచంద్రుడు ,కారు రవికుమార్,వార్డు వైసిపి నాయకులు ఎద్దుల ప్రవీణ్ ,ప్రసన్న జీవన్,సంజీవ,పాల్, మరియు సచివాల సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయండి



**పత్తికొండ :** పత్తికొండ పట్టణంలో ఎమ్మెల్యే శ్రీదేవి స్వగృహంలో శుక్రవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. శనివారం పత్తికొండ నిర్వహించనున్న బిసి ఎస్సి, ఎస్టీ మైనార్టీ నాయకుల బస్సు యాత్రను విజయవంతం చేయాలని ప్రజలకు ఎమ్మెల్యే శ్రీదేవి విజ్ఞప్తి చేశారు. బస్సు యాత్రలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకుల మంత్రులు కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొంటారన్నారు. జగన్ పాలనలో చేసిన సంక్షేమ పథకాలను గురించి తెలియజేస్తారన్నారు.

## తల్లిదండ్రులు లేని ఒక ఆడ బిడ్డ పెళ్లికి

# వెస్సో ఆర్థిక సహాయం

**రంగారెడ్డి :** తల్లిదండ్రులు లేని ఒక ఆడ బిడ్డ పెళ్లికి తగిన ఆర్థిక సహాయం చేసి బాసటగా నిలిచింది.హైదరాబాద్ బడంగపేట్ చింతలకుంట నివాసి పగుడోజు భాగ్యలక్ష్మి(22) తల్లిదండ్రులు సుగుణమ్మ మరియు వెంకటాచార్యులు అనారోగ్య కారణాలతో ఆమె చిన్నతనం లోనే శివే?క్యం చెందారు. ఈమెకు మతిస్థిమితం లేని అన్న మరియు చెల్లి ఉన్నారు. వీరందరూ వృద్ధాప్యం లో ఉన్న వారి అమ్మమ్మ దగ్గరే పెరుగుతున్నారు. కుటుంబ పోషణకు భాగ్యలక్ష్మి స్థానిక గాజుల షాపులో పని చేస్తున్నది.ఈ నెల 9వ తారీఖున భాగ్యలక్ష్మి వివాహం జరిగింది. ఎటువంటి ఆధారం లేని చి. భాగ్యలక్ష్మి పెళ్లి ఖర్చులకు ?50,000/- ల ఆర్థిక సహాయం చేయమని స్థానిక నాయకుల ద్వారా వెస్సో ను కోరింది. వెస్సో గౌరవ దాతల సహకారంతో స్థానిక నాయకులు కోటేశ్వరా చారి ద్వారా వధువుకు ?47,100/-లు అందజేసింది. ఈ సందర్భంగా 'వెస్సో' అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని ఒక ఆడ బిడ్డ పెళ్లికి తగిన ఆర్థిక సహాయం చేసి, ఆశీర్వదించిన గౌరవ దాతలందరకూ పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు.

# రాష్ట్రంలో కుల గణన పకడ్బందీగా చేయాలి

**మంత్రాలయం** జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం నాయకులు అనిల్ కుమార్, మారెప్ప, నాగేంద్ర మాదిగల ఆధ్వర్యంలో నేడు ప్రైవేట్ స్థానిక లాడ్జిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ...×ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2023 నవంబర్ నెల 27 నుండి కుల గణన జరుపు టకు నిర్ణయించియున్నారు. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 15,716 మాదిగ పల్లెల్లో ఉన్న జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం, జగ్జీవన్ రామ్ సంఘాలు,గుర్రం జాషువా యువజన సంఘాలు, ఎం ఆర్ పి స్ నాయకులు, మాదిగ ఉద్యోగస్తులు,విద్యావేత్తలు.మాదిగ న్యాయవాదులు, ఈ కులగణన లో సర్వే టీమ్ మనపల్లెలకు వచ్చినపుడు వారితో ప్రతి ఇల్లు తిరిగి కులాన్ని నమోదు చేయించండి. లేకపోతే రాష్ట్రంలో మనం ఎంతో ప్రమాదం లేక పడిపోతామని మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ 55 లక్షల మంది మాదిగలు ఉంటే,కర్నూలు ఉమ్మడి జిల్లాలోని 6:50 లక్షల మంది మాదిగలు ఉన్నారు. ఈ జిల్లాలోని ఇంత మెజార్టీగా ఉన్నటువంటి మాదిగ కులంలో ఒక్కరికైనా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ పదవులు ఉన్నత స్థానంలో ఇవ్వలేకపోవడం సిగ్గుచేటు కేవలం ఓట్లేసి యంత్రాలుగా, జండాలు మోసే పరికరాలు గాని చూస్తూ ఎలక్షన్ వచ్చినప్పుడు మాత్రమే వాడుకొని వదిలేస్తున్నారు. రాబోయే రోజుల్లో మాదిగ హక్కుల కొరకు దళిత, గిరిజనుల హక్కుల కొరకు ఎవరైతే అండగా నిలబడి పరిష్కారం చేస్తారో వారు వైపే జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం నిలబడతామని తెలుపుతూ, నిన్నటి దినమున తూర్పుగోదావరి జిల్లా రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత బంధువులు రాజమహేంద్ర అనే దళిత యువకుడు నాయకులు, అధికారులు వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటే, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్ళితే కాలీని నివాసులు హోం మంత్రి ముందే నిరసన సెగలు చేపట్టడం రాష్ట్రానికి ఒక కొరవి పెట్టి లాంటిదని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాల మండలం అధ్యక్షులు గాడి మోడి నరసింహులు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాల మండల కార్యదర్శి గర్జీ ప్రకాష్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం టౌన్ అధ్యక్షులు గోపాల్ మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ కళ్ళు దేవ కుంట గ్రామ నాయకుడు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంతానం కలుగని దంపతులకు

# మైనర్ బాలికల అండాలు అమ్మకం

## - నలుగురు వ్యక్తులను అరెస్ట్

**లక్నో :** సంతానం కలుగని దంపతులకు మైనర్ బాలికల నుంచి సేకరించిన అండాలు అమ్ముతున్నారు. పేదింటి బాలికలకు డబ్బులు ఆశ చూపించి ఈ చర్యకు పాల్పడుతున్నారు. ఒక మహిళ ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులు నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఈ సంఘటన జరిగింది. సంతానం కోసం ఐవీఎఫ్ సెంటర్‌కు వచ్చే జంటలకు మైనర్ బాలికల అండాలు విక్రయిస్తున్నట్లు 17 ఏళ్ల బాలిక తల్లి ఫిర్యాదు చేసింది. డబ్బుతో అమ్మాయిలను ఎరగా వేసి వారి వయస్సుకు సంబంధించిన నకిలీ పత్రాలు సృష్టిస్తున్నారని ఆరోపించింది. బాలిక అండాల కోసం రూ.30,000 ఇస్తామని చెప్పి కేవలం రూ.11,500 చెల్లించాలని ఫిర్యాదులో పేర్కొంది.కాగా, వారణాసి పోలీసులు దీనిపై దర్యాప్తు జరిపారు. నవపుర ప్రాంతానికి చెందిన సీమా దేవి, ఆమె భర్త ఆశిష్ కుమార్, ఖోంజ్వాన్ ప్రాంతానికి చెందిన అనితా దేవి, సోన్‌భద్రకు చెందిన అన్మోల్ జైస్వాల్‌ను అరెస్టు చేశారు. ఐవీఎఫ్ సెంటర్ సిబ్బంది, డాక్టర్లకు ఈ వ్యవహారంతో సంబంధం ఉందని ఆరోపించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.మరోవైపు నిబంధనల ప్రకారం అండం దానం చేసే మహిళ వయసు 23 ఏళ్లకు మించి ఉండాలి. ఆమెకు పెళ్లి కావడంతో పాటు మూడేళ్లకు పైగా వయస్సున్న బిడ్డ ఉండాలి. అలాగే ఒక మహిళ జీవిత కాలంలో ఒక్కసారి మాత్రమే అండం దానం చేసేందుకు అర్హురాలని పోలీస్ అధికారి తెలిపారు.

# సీసీఆర్ పోరాట ఫలితమే వైద్యుల సస్పెన్షన్ సీసీఆర్ ఫౌండర్ అనీల్ కుమార్



**జగిత్యాల** అవినీతి, అక్రమాలపై నిరంతరం పోరాడే కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్(సీసీఆర్) పోరాట ఫలితమే ఓ మహిళ కడుపులో గుడ్డ పేలుక మరిచి కుట్లువేసిన సంఘటనలో డాక్టర్ల తోపాటు నర్సింగ్ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడిందని సీసీఆర్ ఫౌండర్ అనీల్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఒక ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో అనీల్ మాట్లాడారు. జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో గతంలో ఆసుపత్రి వైద్యురాలు, నర్సింగ్ స్టాఫ్ నిర్లక్ష్యంతో ఆపరేషన్ చేసిన మహిళ కడుపులో గుడ్డ పేలికను మరిచిపోయి కుట్లు వేసిన సంఘటనపై సీసీఆర్ ఆధ్వర్యంలో పోరాటం చేశామన్నారు. ఇబ్బందులకు గురైన మహిళకు న్యాయం చేయాలని, వైద్యులపై, సిబ్బందిపై చర్యలు చేపట్టాలని సీసీఆర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కు, వైద్య ఆరోగ్య కమిషనర్లను ఫిర్యాదు చేశామన్నారు. మా ఫిర్యాదులకు స్పందించిన వైద్య విధాన కమిషనర్ ఆసుపత్రి డాక్టర్ శిరీష, ఉమా కవిత, స్టాఫ్ నర్సింగ్ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారిచేశారని అనీల్ పేర్కొన్నారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రంజిత్ ను తొలగించాల్సిందిగా సంబంధిత ఏజన్సీకి ఆదేశాలు జారిచేశారన్నారు. అవినీతి అంతం సీసీఆర్ పంతం అనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అనీల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ సెంట్రల్ కమిటీ మెంబర్ బూక్యా చరణ్ కాంత్, జోనల్ కమిటీ మెంబర్ నెవూరి రత్నాకర్, జగిత్యాల జిల్లా సిసిఆర్ సంస్థ సభ్యులు తాలూకా మల్లేష్, బొల్లి లక్ష్మణ్, చుక్క గంగాధర్, ముస్కు అభిషేకర్ రెడ్డి, అంకం భూమయ్య, తేలుకంటి గంగాధర్, తుమ్మనపల్లి జయప్రకాశ్ రెడ్డి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల తడక ఓటర్ల జాబితాను సరిచేయాలి



**కర్నూలు** కర్నూలు నియోజకవర్గంలో ఓటర్ల జాబితా తప్పుల తడకగానే ఉందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శుక్రవారం మౌర్య ఇన్ లో ఓటర్ల జాబితా తప్పుల తడకపై ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ఓటరు జాబితాలో చాలా తప్పులు ఉన్నాయన్నారు. బి.ఎల్.ఓలు ఇంటింటికీ తిరిగి ఓటర్ జాబితా సవరణ చేపట్టినప్పటికీ ఎలాంటి మార్పు కనిపించడం లేదన్నారు. కొత్తగా విడుదల చేసిన ఓటరు జాబితాను తమ బూత్ ఏజెంట్లు ఇంటింటికీ తిరిగి పరిశీలించారన్నారు. ఒకే ఇంటిపై పదికి పైగా ఓట్లు ఉన్నవి 12 వేలకు పైగానే ఓట్లు ఉన్నట్లు తేలిందన్నారు. చనిపోయిన వారి ఓట్లు, డూప్లికేట్ ఓట్లు, షిఫ్ట్ అయిన ఓట్లు వేలాదిగా ఉన్నాయన్నారు. ఇక గత ఎన్నికల్లో ఓటు వేసిన వైశ్యుల్లో 20 శాతం మంది ఓట్లు తొలగించబడ్డాయన్నారు. అదే ఇళ్లలో నివసిస్తున్న వారి ఓట్లను ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. వీటన్నింటినీ సరిచేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉందన్నారు. త్వరలో విడుదలయ్యే ఫైనల్ ఓటరు జాబితా కరెక్టుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తప్పుల తడకగా ఉన్న ఓటరు జాబితాతో న్యాయంగా, నిజాయితీగా ఎన్నికలు జరిగే పరిస్థితి ఉండదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి పరిస్థితి ఉండటమేంటన్నారు. దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉన్న తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేస్తున్న తమకు ఆందోళనగా ఉందని.. ఇక స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేయాలంటే ముందుకు రాగలరా అన్నారు. చివరగా విడుదలయ్యే ఓటరు జాబితాలో సైతం కరెక్టుగా లేకుండా తప్పుల తడకగా ఉంటే తాము కోర్టుకు వెళ్లి న్యాయ పోరాటం చేస్తామని ఆయన అన్నారు. ఎన్నికల కమిషన్ తప్పుల తడక ఓటరు జాబితాను సరిచేస్తుందని తాము ఆశిస్తున్నట్లు టి.జి భరత్ చెప్పారు.

# భూమి లేని నిరుపేదలకు భూహక్కు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం

**కర్నూలు :** భూమి లేని నిరుపేదలకు భూహక్కు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం భూపట్టాలు పంపిణీ చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తెలిపారు.×శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడు నుండి భూములు లేని నిరుపేదలకు భూపంపిణీ....భూములపై సర్వ హక్కులు కల్పిస్తూ భూమి లేని దళిత, బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు..ఇప్పటికే అసైన్డ్, గ్రామ సర్వీస్ ఇనామ్, ఎస్సీ కార్పొరేషన్ (ఒఖూ) భూములు పొందిన వారికి వాటిపై సర్వ హక్కులు కల్పిస్తూ భూయాజమాన్య హక్కు పత్రాల పంపిణీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20,24,709 మందికి లబ్ధి చేకూరుస్తూ 35,44,866 ఎకరాల భూములను నేడు లాంఛనంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు.క్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, నగర మేయర్ బివై.రామయ్య, కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్, డిఆర్ఓ కె.మధుసూదన్ రావు, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్ తదితరులు వీక్షించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు చేయూతను అందించాలనే దృఢ సంకల్పంతో భూములు లేని పేదలకు డిపట్టాల ద్వారా వారికి భూములు అందజేయడం జరిగిందన్నారు. ఫ్రీహోల్డ్ అసైన్‌మెంట్ భూములకు సంబంధించిన వాటికి అసైన్మెంట్ ఇచ్చి ఉంటే వారికి ఫ్రీహోల్డ్ హక్కులు కల్పిస్తూ 22(ఎ) నుంచి వారి తొలగిస్తూ వారికి పూర్తి హక్కులు కల్పించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా గ్రామ సర్వీస్ ఇనామ్‌లకు సంబంధించిన భూములను 22(ఎ) నుంచి తొలగించారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ వారు ల్యాండ్ పర్చేజ్ స్కీం కింద మార్టిగేజ్ చేసుకున్న భూములను లబ్ధిదారుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసి వారికి అందజేయడం జరిగిందన్నారు. ఎస్సీ కమ్యూనిటీకి వారికి పడుతున్న ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి అందజేరన్నారు. అంతేకాకుండా సర్వే చేసి గ్రామ కంఠం భూములకు సంబంధించిన ప్రాపర్టీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

నగర మేయర్ బివై.రామయ్య మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల భూమి లేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వడం వల్ల వారికి ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు. రైతులు ఈ భూములలో పంట వేసుకొని లబ్ధి పొందాలని వారు ఆకాక్షించారు.

# తెలంగాణ ప్రజలకు 'అభయ హస్తం'

## మేనిఫెస్టోలోని ముఖ్యమైన హామీలు

- తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ?25వేల పింఛను
- తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులకు రూ.25 వేల పింఛను ఆయా కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం
- ఉద్యమకారులపై కేసులు ఎత్తివేసి 250 గజాల ఇళ్ల స్థలం
- రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ
- పెండింగ్ చలాన్లు 50 శాతం రాయితీతో పరిష్కారం
- వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్
- రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల పంట రుణమాఫీ
- రైతులకు రూ.3 లక్షల వడ్డీ లేని రుణాలు
- రైతు కూలీలకు రూ. 12 వేలు
- అన్ని పంటలకు మద్దతు ధర
- చక్కెర కర్మాగారాలు, పసుపు బోర్డు ఏర్పాటు
- భూమిలేని రైతులకు సైతం రైతు బీమా
- ధరణీ స్థానంలో "భూమాత" పోర్టల్
- వార్షిక జాబ్ క్యాలెండర్ ద్వారా రూ.2 లక్షల ఉద్యోగాల భర్తీ
- ఆడపిల్లల పెళ్లికి రూ.లక్షతో పాటు 10 గ్రాముల బంగారం.
- కాలేజీకి వెళ్లే విద్యార్థులకు విద్యా భరోసా కింద రూ.5 లక్షలు
- 18 ఏళ్లు పైబడిన ప్రతి విద్యార్థికి స్కూటీ
- నిరుద్యోగుల కోసం యూత్ కమిషన్, రూ. 10 లక్షలు వడ్డీ లేని రుణం
- నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి
- దివ్యాంగుల నెలవారీ పెన్షన్ రూ. 6 వేలకు పెంపు
- అంగన్వాడీ టీచర్లకు నెలకు రూ. 18 వేల వేతనం
- ఎస్సీ రిజర్వేషన్లు 18 శాతానికి పెంపు
- కొత్తగా మూడు ఎస్టీ, మూడు ఎస్సీ కార్పొరేషన్లు ఏర్పాటు
- ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల ఆర్థిక సాయం
- ఇళ్లులేని ప్రతి కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు రూ. 6 లక్షల నిధులు
- మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం రూ. 10 వేలకు పెంపు
- 50 ఏళ్లు పైబడిన జానపద కళాకారులకు రూ. 3 వేల పెన్షన్
- మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ. 5 లక్షలు
- రేషన్ డీలర్లకు రూ. 5 వేల గౌరవ వేతనం
- మరణించిన గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి రూ. 5 లక్షలు పరిహారం
- ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రతిరోజూ 'ప్రజాదర్బార్' ఏర్పాటు
- ప్రతి మండలానికి మార్కెట్ యార్డు
- కాళేశ్వరం ముంపు రైతులకు ఆర్థిక సాయం
- ప్రతి జిల్లాలో కోతుల సంతాన నియంత్రణ కేంద్రాలు
- ఇబ్బందికర ఫార్మాసిటీల రద్దు.
- బీడీ కార్మికులకు జీవిత బీమా, ఈఎస్ఐ ఫరిది వర్తింపు
- ఎల్బీ నగర్–ఆరాంఘర్– మెహదీపట్నం– బీహెచ్ఈఎల్ రూట్లలో కొత్త మెట్రో మార్గం.

# తెలంగాణలో కమల పువ్వు రాజ్యం

ప్రజల కోసం కొట్లాడారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వారిపై బ్లాక్ మెయిల్ కేసులు ంటాయని, బీఆర్ఎస్ వారిపై భూకబ్జా కేసులు ఉంటాయని, కానీ బీజేపీ వారిపై ప్రజల కోసం కొట్లాడిన కేసులు ఉంటాయన్నారు. బీఆర్ఎస్ గుడిని మింగితే, కాంగ్రెస్ గుడిని, గుడిలోని లింగాన్ని మింగుతాయన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే మళ్లీ వారు బీఆర్ఎస్‌కు అమ్ముడుపోతారన్నారు. కేసీఆర్‌ను వణికించాలంటే కమలం పువ్వు రాజ్యం రావాలన్నారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను గెలిపిస్తే ఇక్కడ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదని, కానీ ప్రధాని మోదీ మాత్రం పేదవారికి ఇళ్లు ఇవ్వాలని రెండు లక్షలకు పైగా ఇళ్లు ఇచ్చారన్నారు. శ్రీనివాస్ గౌడ్... సీఎం కేసీఆర్ వద్దకు వెళ్లి మా పేదవారికి ఇళ్లు ఇస్తానని ఇవ్వలేదేమిటి? ఇస్తావా? ఇవ్వవా? అని గల్లా పట్టి అడగాలి కదా? అన్నారు. కానీ ఆయన మాత్రం భూములు కబ్జా చేసి, పర్సెంటేజీ తీసుకుంటాడని, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు భారీగా డబ్బులు సంపాదించుకున్నారని, ఎన్నికలు రాగానే వాటిని ఖర్చు చేస్తున్నారన్నారు. వారు డబ్బులు ఇస్తే తీసుకోవాలని, ఎందుకంటే ఆ డబ్బులు మనవే అన్నారు. బియ్యానికి, రోడ్లకు, వ్యాక్సీన్‌కు ఇలా ప్రతి పైసా మోదీనే ఇచ్చారన్నారు. కానీ ఆ పథకాలకు మాత్రం మోదీ పేరు పెట్టడం లేదన్నారు.వివిధ పథకాలకు కేసీఆర్ ఎన్ని డబ్బులు ఇచ్చారు? మోదీ ఎన్ని డబ్బులు ఇచ్చారు? అని లెక్కలు అడగాలన్నారు. చివరకు బాత్రూం డబ్బులు కూడా మోదీయే ఇచ్చారన్నారు. మీ పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే ఇప్పుడు ఎన్నికలు వచ్చినప్పుడే నిలదీయాలన్నారు. లేదంటే అయిదేళ్ల వరకు వారు కనిపించరన్నారు. కేసీఆర్ ఏడాదిలో ప్రగతి భవన్ పేరుతో వంద రూములతో ఇల్లు కట్టుకున్నాడన్నారు. కేసీఆర్ ఇంట్లోనే ఇప్పుడు ఐదు ఉద్యోగాలు ఉన్నాయన్నారు. ఆ ఇంటికి నెలకు రూ.10 లక్షలకు పైగా వేతనాలు ఉన్నాయన్నారు. కానీ పేదవారికి ఏమీ చేయలేదన్నారు. పాలమూరులో ఇప్పటికీ వలసకు వెళ్లే పరిస్థితి ఉందన్నారు. పక్క రాష్ట్రం వారు మన కృష్ణా నీరు తీసుకువెళ్తే కేసీఆర్ మాత్రం కమీషన్ తీసుకొని ఫామ్ హౌస్‌లో పడుకున్నారన్నారు. అక్కడకు (ఏపీకి) వెళ్లి మా రోజక్క పెట్టిన చేపల పులుసు తిన్నాడని, రాయలసీమను రతనాల సీమ చేస్తానని మాటలు చెప్పాడని, కానీ ఇక్కడకు వచ్చి పాలమూరును ఎడారి చేశాడన్నారు. కేసీఆర్ ఇక్కడకు నీళ్లు రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. చంద్రబాబు ఇచ్చిన పైసలు తీసుకొని దొంగ సంతకాలు పెట్టింది కేసీఆరే అని, దాని గురించి మాత్రం మాట్లాడటం లేదన్నారు. ఇన్నాళ్లు కనీసం ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. రేషన్ కార్డు ఇవ్వలేదు పెన్షన్ ఇవ్వలేదు ఉద్యోగాలు ఇవ్వలేదు డబుల్ బెడ్రూం ఇవ్వలేదని అలాంటప్పుడు ఎందుకు ఓటు వేయాలన్నారు. పాలమూరు ప్రజలు పైసలకు ఓటు వేయరని తనకు తెలుసునని సంజయ్ అన్నారు.

# చిన్న పార్టీలు ఏ మేరకు ఓట్లు చీల్చనున్నాయి?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో చిన్న పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు ఏ మేరకు ప్రభావం చూపనున్నయో, ఎవరి ఓట్లు చీల్చుతాయో అని ప్రధాన పార్టీల అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. రాజకీయాల్లో గెలుపుకు, ఓటమికి ఒక్క ఓటే తేడా. ఆ ఒక్క ఓటును ఇతర పార్టీలు చీలిస్తే గెలుపోటములు తారుమారవుతాయి. చాలా నియోజకవర్గాలలో నువ్వా నేనా అన్నట్లు పోటీ ఉండటంతో తెలంగాణలో ఈ సారి చిన్న పార్టీలు చీల్చే ఓట్లే ప్రధాన పార్టీల జాతకాన్ని మార్చే అవకాశం లేకపోలేదు.ఈ ఎన్నికల్లో తాము పోటీ చేయడం లేదని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ప్రకటించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తున్నట్లు ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వెల్లడించారు. తమకు గుర్తు కేటాయించని కారణంగా ప్రజాశాంతి పార్టీకి ఈ ఎన్నికలకు దూరంగా ఉంటున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ప్రకటించారు. ఈ రెండు పార్టీలకు పెద్దగా ఓటు బ్యాంకు లేకపోయినా కొంతమేర ప్రభావం చూపే అవకాశం కనిపిస్తుంది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులు వైఎస్ షర్మిల పిలుపు మేరకు పరిమిత సంఖ్యలో ఓట్లు వేసే అవకాశం ఉంది. అలాగే ఈ ఎన్నికల్లో తాము పోటీ చేయడం లేదు కాబట్టి ఓటర్లు నోటాకు ఓటు వేయాలని కేఏ పాల్ పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు పోటీలోనే లేవు కాబట్టి ఈ పార్టీలు అంతగా ప్రభావం చూపే అవకాశం కనిపించడం లేదు. ఇక టీడీపి సానుభూతి పరుల ఓట్ల కోసం అన్ని పార్టీల నాయకులి ప్రయత్నిస్తున్నారు. ఒక వేళ టీడీపి ఒంటరిగా పోటీ చేస్తే కొన్ని ఓట్లు చీల్చే అవకాశం ఉండేది. అయితే ఈ ఎన్నికల్లో టీడీపి పోటీకి దూరంగా ఉండటంతో ఆ పార్టీ సానుభూతిపరులు ఎవరికి మొగ్గు చూపుతారనే ప్రశ్నార్థకంగా మారింది. కొన్ని నియోజకవర్గాలలో టీడీపి సానుభూతిపరులు, చంద్రబాబు నాయుడు అభిమానులు ఓట్లు గెలుపు ఓటములను నిర్ణయించే అవకాశం లేకపోలేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

### జనసేన, బీఎస్పీ గెలుపు ఓటములను ప్రభావితం చేస్తాయా

జనసేన పార్టీ ప్రస్తుతం బీజేపితో పొత్తులో ఉంది. కాబట్టి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ బీజేపి పార్టీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించ నున్నారు. పవన్‌కల్యాణ్‌కు తెలంగాణ యువతలో పెద్దయెత్తున అభిమానులున్నారు. పవన్ చెప్పింది విని వీరిలో ఎంతమంది జనసేనకు ఓటేస్తారన్నది ప్రశ్నార్థకమే అయిన, పడే ఓట్లు మాత్రం సాధారణంగా మూడు ప్రధాన పార్టీల ఓట్లను సమానంగా చీల్చవచ్చు.

సమర్థుడైన పోలీసు అధికారిగా, గురుకులాల కార్యదర్శిగా పేరు తెచ్చుకున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తన సర్వీసుకు రాజీనామా చేసి బీఎస్పి పార్టీ నాయకత్వ బాధ్యతలు తీసుకున్నారు. దాదాపు అన్ని నియోజక వర్గాలలో బీఎస్పి సానుభూతిపరులు ఉన్నారు. ఇప్పటిదాకా ఈ వర్గాలు అయితే అధికార బీఆర్ఎస్‌కో లేదంటే కాంగ్రెస్ పార్టీకో ఓటు వేస్తు వస్తున్నాయి. అయితే ఈసారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్వయంగా పోటీ చేయడంతో పాటు మెజారిటీ నియోజక వర్గాలలో తమ పార్టీ తరపున అభ్యర్థులను ఎన్నికలో పోటీ చేయిస్తున్నారు. ఈ ఎన్నికలలో బీఎస్పి పోటీ చేసే సెగ్మెంట్లలో ఎవరి నష్టం జరుగుతుంది. ఎవరికి లాభం జరుగుందో అని ప్రధాన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విశ్లేషించుకుంటున్నారు. సిపిఐ, సిపిఐ(ఎం) ఉనికిని తీసివేయలేం. ఒకప్పుడు ప్రజా ఉద్యమాలతో ఓ వెలుగు వెలిగిన ఈ పార్టీలు ప్రస్తుతం కొన్ని పరిమిత స్థానాలలోనే పోటీ చేస్తున్నప్పటికీ, ఇతర స్థానాలలో గెలుపును ప్రభావితం చేయగలిగే పరిస్థితి ఉంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# నేనెప్పుడూ గార్బా డ్యాన్స్ చేయలేదు

అటు కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. బాధితులు ఎవరైనా సరే ముందుకొచ్చి కచ్చితంగా ఫిర్యాదు చేయాలని, ఐటీ రూల్స్ ప్రకారం నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పింది. సెలబ్రిటీస్‌ని టార్గెట్ చేసి ఇలాంటి వీడియోలు సృష్టిస్తున్నారు కొందరు. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తున్నారు. రష్మిక మందన్న వీడియోని కూడా బిహార్‌కి చెందిన ఓ యువకుడు ఇన్‌స్టాగ్రామ్‌లోని ఓ అకౌంట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని అందరికీ ఫార్వర్డ్ చేశాడు. ప్రస్తుతం ఈ యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపడుతున్నారు. ఏ అకౌంట్‌లో నుంచి ఈ వీడియో అప్‌లోడ్ అయిందో విచారిస్తున్నారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌కి ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. ఇలాంటి వీడియోలపై లీగల్‌గా ఎదుర్కోవాల్సిన సవాళ్ల గురించి హెచ్చరించింది. ఇలాంటి కంటెంట్ ఉన్నట్టు గుర్తించిన 36 గంటల్లోగా దాన్ని తొలగించాలని తేల్చి చెప్పింది. చట్టానికి లోబడి లేని ఏ కంటెంట్‌ని అయినా ఉపేక్షించకూడదని స్పష్టం చేసింది. భారతీయుల డిజిటల్ స్పేస్‌ని సురక్షితంగా ఉంచడంపై కేంద్ర ప్రభుత్వం ఎప్పటికీ కట్టుబడే ఉంటుందని తెలిపింది. రష్మిక ఫేక్ వీడియోపై బాలీవుడ్ లెజెండరీ యాక్టర్ అమితాబచ్చన్, విజయ్ దేవరకొండ, నాగచైతన్య, కీర్తి సురేష్, మృణాల్ ఠాకూర్ తదితరులు స్పందిస్తూ రష్మికకు మద్దతుగా నిలిచారు. రష్మిక ఫేక్ వీడియో తర్వాత కత్రినా కైఫ్ తో పాటూ తాజాగా కాజోల్ డీప్ ఫేక్ వీడియో సైతం నెట్టింట వైరల్ అయింది. ఇదిలా ఉంటే తాజాగా రష్మిక డీప్ ఫేక్ వీడియోపై ఆమె మాజీ బాయ్ ఫ్రెండ్, కన్నడ హీరో రక్షిత్ శెట్టి పలు ఆసక్తికర కామెంట్స్ చేశాడు. " ఇలాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ప్రతి సాఫ్ట్ వేర్ కి లైసెన్స్ ఖచ్చితం అనే రూల్ తీసుకురావాలి. ప్రస్తుతం ఇలాంటి సాఫ్ట్ వేర్స్ అందరికీ అందుబాటులో ఉన్నాయి. వాటిని ముందు అరికట్టాలి. రష్మిక తన కెరీర్ కోసం ఎన్నో కలలుగంటోంది" అని రక్షిత్ శెట్టి చెప్పుకొచ్చాడు.

# గతంలో నన్ను బాధ పెట్టారు

భూ దందాలకు కాంగ్రెస్ పాల్పడాలని చూస్తోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామని, కాంగ్రెస్ 3 గంటల కరెంట్ కావాలో, బీఆర్ఎస్ పూర్తి స్థాయి కరెంట్ కావాలో ఆలోచించుకోవాలన్నారు. పేదల గురించి ఆలోచించే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని, పదేళ్ల పాలనలో 3.18 లక్షల తలసరి ఆదాయంతో ఇప్పుడు దేశంలోనే ప్రథమ స్థానంలో రాష్ట్రం ఉందని వివరించారు. తలసరి విద్యుత్ వినియోగంలోనే మనమే మొదటి స్థానంలో ఉన్నామన్నారు. రైతులకు అనేక సంక్షేమ పథకాల ద్వారా వ్యవసాయాన్ని పండుగలా చేశామని, ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్ ను అధిగమించి తెలంగాణ ఫస్ట్ ప్లేస్ లో నిలిచిందని చెప్పారు. కంటి వెలుగు, ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇలా అన్నీ సంక్షేమ పథకాలను ఓ విధానంలో ప్రజలకు మేలు చేకూర్చేలా తీసుకొచ్చామని వెల్లడించారు.

### బీజేపీకి ఎందుకు ఓటెయ్యాలి.?

కేంద్రంలోని బీజేపీ రాష్ట్రానికి రావాల్సిన రూ.25 వేల కోట్లు కోత విధించిందని, అలాంటి పార్టీకి తెలంగాణ ప్రజలు ఓటెందుకెయ్యాలని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. 'బీజేపీ దేశంలో 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేసింది. కానీ, తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇవ్వలేదు. జిల్లాకో నవోదయ పాఠశాల మంజూరు చేయాలని చట్టంలో ఉన్నా, కేంద్రానికి లేఖలు రాసినా పట్టించుకోలేదు. ఇక్కడ నలుగురు బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు.? ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటెయ్యాలి.?' అని నిలదీశారు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం చెప్పినా తాను వినలేదని, రైతుల శ్రేయస్సే తనకు ముఖ్యమని కేసీఆర్ స్పష్టం చేశారు. పదేళ్లు ఎంతో కష్టపడి తెలంగాణను అభివృద్ధి చేశామని, అది అలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్ కు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబు ఎప్పుడూ మంచి చేసి సీఎం కాలేదు

స్పష్టం చేశారు.

### వేగంగా సర్వే

రాష్ట్రంలో భూతగాదాలు పరిష్కారమయ్యేలా వేల మంది సర్వేయర్లతో వేగంగా సర్వే చేయిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. 'మొదటి దశలో 18 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశాం. రెండో దశలో 24.6 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశాం. మొత్తంగా 45 లక్షల ఎకరాల సరిహద్దు అంశాలు పరిష్కరించాం. 4 వేల గ్రామాల్లో రీసర్వే పూర్తైంది. ఆయా గ్రామాల్లో అక్కడి సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. గిరిజన రైతులకు పోడు భూములపై హక్కు కల్పించాం. లంక భూమి సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు కల్పించాం. గ్రామ ఇనామ్ సర్వీస్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాం' అని వివరించారు.

### చంద్రబాబుపై విమర్శలు

టీడీపీ హయాంలో అన్ని వర్గాలను మోసం చేశారని సీఎం జగన్ ధ్వజమెత్తారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు అంతా దోపిడీయే జరిగందని మండిపడ్డారు. ఆయన ప్రజలకు మంచి చేసి ఎప్పుడూ సీఎం కాలేదని, తొలిసారి వెన్నుపోటుతో, రెండోసారి కార్గిల్ యుద్ధం పుణ్యాన, మూడోసారి రుణమాఫీతో అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. సామాజిక వర్గాలపై చంద్రబాబు అభిప్రాయాన్ని ప్రజలంతా గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే ధైర్యం చంద్రబాబుకు లేదని ఎద్దేవా చేశారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

త్వరలో ఎన్నికలు రాబోతున్నాయని, ఈ సమయంలో తోడేళ్లంతా ఏకమవుతున్నాయని సీఎం జగన్ మండిపడ్డారు. దొంగల ముఠా అంతా ఏకమై, ప్రతి ఇంటికీ బెంజ్ కారు ఇస్తాం వంటి హామీలిస్తారని, వాటిని నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. 2014లో ఇచ్చిన హామీలు ఏవీ నెరవేరలేదని, చంద్రబాబుకు మేనిఫెస్టోపై కమిట్మెంట్ లేదని దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చాక 2 లక్షల 7 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, ఇళ్ల పట్టాల లబ్ధిదారుల్లో 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకే ఇచ్చామని జగన్ వివరించారు. అభివృద్ధి, సంక్షేమం చూసి ప్రజలు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రజా దీవెనలతో తాము ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని, ఎవరితోనూ పొత్తు ఉండదని స్పష్టం చేశారు.

# తెలంగాణ ఒకే కుటుంబం కోసం కాదు

ఆ పార్టీ నేతల అవినీతి కనిపిస్తోందని రాహుల్ ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టులో రూ. లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు రాహుల్ గాంధీ. బీఆర్ఎస్ పాలనకు అంతం పలికే సమయం ఆసన్నమైందన్నారు. ప్రాముఖ్యత ఉన్న మంత్రి పదవులు అన్నీ సీఎం కేసీఆర్ దగ్గరే అంటిపెట్టుకుని ఉంచుకున్నారని విమర్శించారు. ధరణి పోర్టల్ ద్వారా వేల ఎకరాలు లాక్కున్నారని ధ్వజమెత్తారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలు మూడు ఒక్కటేనని విమర్శించారు. కాంగ్రెస్ ఇస్తున్న ఆరు గ్యారంటీలతోపాటు ఇస్తున్న ప్రతీ హామీని నెరవేరుస్తుందని రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచి తప్రయాణం కల్పిస్తామని చెప్పారు. రైతులకు ప్రతి కుటుంబానికి ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తామని రాహుల్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రగతిభవన్‌కు 'ప్రజా పాలన భవన్' అని పేరు మారుస్తామని రాహుల్ గాంధీ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఆ భవన్ తలుపులు 24 గంటలు ప్రజల కోసం తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను 72 గంటల్లో పరిష్కరిస్తామని రాహుల్ తెలిపారు. ముఖ్యమంత్రితోపాటు మంత్రులు అందరూ క్రమం తప్పకుండా ప్రజా దర్బార్‌లు నిర్వహిస్తారని వెల్లడించారు. జవాబుదారీతనం, పారదర్శకత కోసం ప్రజా తెలంగాణ నిర్మాణం కోసం ప్రజలంతా తమతో చేరాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా

**– ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య**

**యదాద్రి భువనగిరి :** ;అన్ని రంగాల వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్లఐలయ్య ప్రచారం జోరుగా వినిపిస్తుంది.మండలంలోని ఫకీరు గూడెం,మేడిపల్లి,మైలారం, మైలరంతాండ,నాగినేనిపల్లి, తిరుమలగిరిసిరెడ్డిపల్లి,హాజీపూర్,ధర్మారెడ్డిగూడ, మల్యాల, బొమ్మలరామారం,పెద్ద పర్వతాపురం, పాత రంగాపురం, కొత్త రంగాపురం,రామలింగంపల్లి, తూముకుంట, బండకింది పల్లి, బండకాడిపల్లి,జలాల్ పురం,యావపురం,గ్రామంలో ప్రారంభమైంది.ఈ కార్యక్రమనికి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ..ఈ ప్రచారంలో మండలంలోని ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంఖ్యలో సంఖ్యలో హాజరయ్యారు..

# బుగ్గనను నమ్మే పరిస్థితిలో డోన్ నియోజకవర్గ ప్రజలు లేరు

**డోన్** బుగ్గన్న ను నమ్మే పరిస్థితిలో డోన్ నియోజకవర్గం ప్రజలు లేరని డోన్ టీడీపీ అభ్యర్థి మన్నే సుబ్బారెడ్డి అన్నారు,స్థానిక ప్యాపిలీ టీడీపీ కార్యాలయం లో శుక్రవారం విలేకర్ల సమావేశంలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ వచ్చే టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎట్టి పరిస్థితుల్లో ఒకటిన్నర సెంటు పట్టాలు ప్రజలకు ఇచ్చి తీరుతాం అనీ డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బరెడ్డి అన్నారు,రోజు ప్యాపిలి లో విలేఖర్ల సమావేశంలో ఒకటిన్నర సెంటు స్థలం పై ఇన్ని పట్టాలు ఎలా ఇస్తారన్నా ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసున్న వ్యాఖ్యలపై డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ... మేము మా కుటుంబంతో కలిసి ఒకటిన్నర సెంటు స్థలం తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం వచ్చి , డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ గెలిచిన వెంటనే ఇవ్వాలని నిర్ణయించుకున్న తరువాతనే ప్రకటించడం జరిగిందనీ అన్నారు. గతంలో నాయకుల అండతో కేవలం డోన్ పట్టణంలోనే 5వేల పట్టాలు ఇవ్వడం జరిగిందని,డోన్ నియోజకవర్గ ప్రజలు ఆర్థికమంత్రి బుగ్గన ను, అయిన చెప్పే మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, చేతనైతే వారి ప్రభుత్వం ఉంది ఇవ్వాలి కానీ, ఇచ్చే వారని ఇవ్వకుండా చేయుటకు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. డోన్, ప్యాపిలి లో వేసిన రోడ్డులో డివైడర్ లు పెద్దగా వేసి చిరు వ్యాపారస్తులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేశారని, బేతంచేర్లలో బుగ్గన మరియు వారి బంధువుల ఆస్తులు ఉన్నాయని రోడ్డు వెడల్పు తగ్గించి డివైడర్ ను చిన్నగా వేయడం జరిగిందని అన్నారు, అదేవిధంగా మా తాత శేషారెడ్డి హైస్కూల్ ను దానంగా ఇచ్చాడని చెప్పి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బేతంచెర్లలోని శేషారెడ్డి హైస్కూల్ ఎడెడ్ నుండి వెనక్కి తీసుకున్నా నిజం కాదా... దీనికి ఇంత వరకు సమాధానం లేదని డోన్ నియోజకవర్గ ప్రజలు ఇక నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు,ఈ కార్యక్రమంలో ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు భూశెట్టి సుంకయ్య, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి రామ్మోహన్ యాదవ్, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పెద్దాపూజర్ల ప్రసాద్ రెడ్డి ,పోతిరెడ్డి రజని, నంద్యాల జిల్లా మైనారిటీ కమిటి ప్రధాన కార్యదర్శి ఖాజా పీరా, బీసీ సెల్ కమిటీ నాయకులు నాగేంద్ర, గండికోట రామాంజినేయులు,మల్లికార్జున గారు కొంగనపల్లి మధు , బాలిరెడ్డి ,మద్దిలేటి తదితరులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మళ్లీ కాంగ్రెస్ గూటికి రాములమ్మ

**హైదరాబాద్ :** భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన ఒక్క రోజునే మాజీ ఎంపీ విజయశాంతి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఎన్నికల మేనిఫెస్టో విడుదల కార్యక్రమం కోసం హైదరాబాద్ వచ్చిన మల్లిఖార్జున్ ఖర్గేను ఆయన బస చేసిన హోటల్ లో విజయశాంతి కలిశారు. అక్కడే పార్టీలో చేరిపోయారు. ఆమె రాహుల్ సమక్షంలో పార్టీలో చేరుతారని అనుకున్నారు. కానీ అధికారికంగా పార్టీ అధ్యక్షుడి సమక్షంలో చేరాలి కాబట్టి ఖర్గే తో కండువా కప్పించుకన్నారు. తర్వాత రాహుల్ గాంధీని కలిసే అవకాశం ఉంది. కాంగ్రెస్ నుంచి విజయశాంతి బీజేపీలోకి వెళ్లారు. కానీ కొన్ని రాజకీయ కారణాల దృష్ట్యా విజయశాంతి బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవల తెలంగాణకు వచ్చిన ప్రధాని మోడీ కార్యక్రమాల్లో కూడా ఆమె పాల్గొనలేదు. బుధవారం ఈమె బీజేపీకి రాజీనామా చేశారు. ఇవాళ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మొదట బీజేపీ నుంచే తన రాజకీయ జీవితం ప్రారంభించారు. తర్వాత తల్లి తెలంగాణ అనే సొంత పార్టీ పెట్టుకున్నారు. కేసీఆర్ ఆహ్వానించడంతో బీఆర్ఎస్ లో చేరారు. ఆ పార్టీ తరపున మెదక్ నుంచి ఎంపీగా గెలిచారు. తెలంగాణ ఏర్పాటు ప్రకటన కాంగ్రెస్ చేయడంతో 2014లో కాంగ్రెస్ లో చేరారు. ఆమెకు కాంగ్రెస్ తరపున మెదక్ అసెంబ్లీ టిక్కెట్ కేటాయించారు. కానీ అక్కడ గెలవలేదు. అప్పటి నుంచి యాక్టివ్ పాలిటిక్స్ కు దూరం అయ్యారు. మళ్లీ 2019లో బీజేపీలో చేరారు. కానీ ఎన్నికలు దగ్గరకు వచ్చే సరికి మళ్లీ కాంగ్రెస్ గూటికే చేరుకున్నారు. బీజేపీలో ప్రాధాన్యం దక్కకపోవడమే కాకుండా.. ఆ పార్టీ బీఆర్ఎస్ పై పోరాడటం లేదని.. బీఆర్ఎస్‌తో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారన్న అభిప్రాయంతో ఆమె పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో చాలా మంది ఇలా బీజేపీలో చేరిన నేతలు మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మెదక్ ఎంపీ సీటు ఇవ్వడంతో పాటు పార్టీలోనూ ప్రాధాన్యం కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇవ్వడంతో మళ్లీ ఆ పార్టీలో చేరిపోయినట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ తరపున ఆమె ప్రచారం నిర్వహించే అవకాశం ఉంది.

# ఏపీలోనూ జనసేన, బీజేపీ కలిపే పోటీ

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళ్తాయి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. ఏపీలో జనసేనతో పొత్తులో ఉన్నామని స్పష్టం చేశారు. అయితే టీడీపీతో పొత్తు ఇతర అంశాలపై బీజేపీ అగ్రనాయకత్వం ఎన్నికలకు ముందు నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. వైసీపీ అవినీతి, అక్రమాలు, అరాచకాలపై పోరాటం చేస్తామని దగ్గుబాటి పురంధేశ్వరి వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో దగ్గుబాటి పురంధేశ్వరి శుక్రవారం పర్యటించారు. ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసి కక్ష పూరిత రాజకీయాలతో కాలం గడుపుతోందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తే ఇతర పార్టీలతో సంబంధాలు అంటగట్టడం...కేసులు పెట్టి వేధించడం దారుణం అని పురందేశ్వరి అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలకు కేంద్రమే నిధులిస్తోందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం సొంతంగా చేస్తున్న పని ఒక్కటీ కూడా లేదని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నించడం విపక్షాల హక్కు అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారని... పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదని విమర్శించారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. ఏపీలో కుంభకోణాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పురందేశ్వరి వెల్లడించారు. జనసేన పార్టీతో కలిసి వెళ్తామని పురందేశ్వరి చెబుతున్నప్పటికీ.. జనేసన పార్టీ మాత్రం ఇప్పటికే టీడీపీతో పొత్తును ఖరారు చేసుకుంది. నియోజకవర్గ స్థాయి వరకూ సమన్వయం కోసం సమావేశాలు నిర్వహిస్తున్నారు. రెండు పార్టీల నేతలు కలిసి పని చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. అయితే ఎక్కడా బీజేపీని కలుపుకుని పోవాలని అనుకోవడం లేదు. బీజేపీ గురించి పట్టించుకోవడం లేదు. బీజేపీ నేతలు కూడా రెండు వర్గాలుగా విడిపోయారు. తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయడం లేదు. మొదట జనసేన ఒంటరిగా పోటీ చేయాలని అనుకుంది. కానీ తర్వాత బీజేపీతో పొత్తుల ప్రతిపాదనలు రావడంతో అంగీకరించింది. మొత్తంగా ఎనిమిది స్థానాల్లో పోటీ చేస్తున్నారు. పోటీ అయితే చేస్తున్నారు కానీ.. ప్రచారాలు చేయడం లేదు. అక్కడ టీడీపీ మద్దతు ఇస్తుందో లేదో తెలియదు. అధికారికంగా ఎలాంటి ప్రకటనలు చేయలేదు. అందుకే ఎన్నికల ఫలితాల తర్వాత ఏపీలోనూ పొత్తుల అంశంపై బీజేపీ వైపు నుంచి కొన్ని చర్యలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర్లోనే ఉండే అవకాశం ఉండటంతో వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# సత్యవతి రాథోడ్‌పై కేసు నమోదు

**వరంగల్ :** తెలంగాణ మంత్రి సత్యవతి రాథోడ్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఓటర్లను ప్రలోభపెడుతున్నారంటూ గూడూరు పోలీస్ స్టేషన్‌లో మంత్రిపై కేసు నమోదైంది. మహబూబాబాద్ నియోజకవర్గంలోని గూడూరు మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి శంకర్ నాయక్ కు మద్దతుగా మంత్రి సత్యవతి రాథోడ్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొందరు మహిళలు ఆమెకు హారతి ఇచ్చారు. ఎంతగానో సంతోషించిన ఆమె, అందుకుగానూ వారికి హారతి పళ్లెంలో రూ.4 వేలు వేశారు. ఈ విషయం వివాదాస్పదమైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించడం, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు ఇచ్చారని ఎఫ్ఎస్‌టీ టీమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంత్రి సత్యవతి రాథోడ్ పై గూడూరు పోలీసులు కేసు నమోదు చేశారు.సాధారణ సమయంలో నేతలు ఏం చేసినా అంతగా పట్టించుకోరు. కానీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందంటే చేసే ప్రతిపని ఆలోచించి చేయాల్సి ఉంటుంది. లేకపోతే కేసులతో చిక్కుల్లో పడతారు. కొన్ని సందర్భాలలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించి పదవి కోల్పోయిన నేతలూ ఉన్నారు.

ఈ క్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ తాజాగా ఓ వివాదంలో చిక్కుకున్నారు. గూడూరు మండలలోని కొంగర గిద్దె గ్రామంలో పార్టీ అభ్యర్థి శంకర్ నాయక్ తరఫున ప్రచారానికి వెళ్లిన ఆమె అనుకోని వివాదంలో చిక్కుకున్నారు. ప్రచారానికి వచ్చిన సందర్భంగా కొందరు మహిళలు మంత్రి సత్యవతి రాథోడ్ కారు వద్దకు వెళ్లి హారతి ఇచ్చి స్వాగతం పలికారు. దాంతో ఆమె సంతోషంతో కొంత నగదును హారతి పళ్లెంలో వేశారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘించి మంత్రి సత్యవతి రాథోడ్ ప్రజలకు నగదు పంచారని ఎఫ్ఎస్టీ టీమ్ ఫిర్యాదు చేసింది.

ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభ పెట్టడంలో భాగంగా మహిళలకు నగదు ఇచ్చారని, ఆమెపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. ఎలక్షన్ కోడ్ నిబంధన 171–ఇ,171–ఈ ఐపీసీ తీ/లి188 తినీఇ సెక్షన్ల కింద మంత్రి సత్యవతిపై గూడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. వీడియో ఫుటేజీ ఆధారంగా పోలీసుల సహాయంతో ఎన్నికల అధికారులు ఈ ఘటనపై విచారణ చేపట్టారు.



## కొత్త వెబ్ సిరీస్‌తో
# ప్రేక్షకుల ముందుకు ఆర్య

వైవిధ్యభరితమైన సినిమాలు చేస్తూ? తనకంటూ సౌత్ ఇండస్ట్రీలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు కోలీవుడ్ స్టార్ హీరో ఆర్య . ఇక ఆర్య నటించిన తమిళ సినిమాలు తెలుగులో కూడా డబ్ అయ్యి మంచి విజయం సాధించాయి. అయితే ఆర్య ఓ కొత్త వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆర్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా వెబ్‌సిరీస్ 'ది విలేజ్'. మిలింద్ రాజు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఈ వెబ్ సిరీస్ విడుదల కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ నుంచి వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సిరిస్ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఆర్య తన ఫ్యామిలీతో కలిసి రోడ్ ట్రిప్ కి వెళుతుండగా వారి వాహనం పాడవ్వడంతో ట్రైలర్ మొదలవుతుంది. ఇక ట్రైలర్ గమనిస్తే.. తన ఫ్యామిలీతో కలిసి ఆర్య ఒక భయంకరమైన గ్రామంలో చిక్కుకుంటాడు. అయితే అక్కడున్న వింత మనుషుల నుంచి తన ఫ్యామిలీని రక్షించుకునేందుకు ఆర్య ఎలాంటి సాహసాలు చేస్తాడు అనేది సిరీస్ స్టోరీ. ఇక తొలిసారి గ్రాఫిక్ నవల ఆధారంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సిరీస్ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో నవంబరు 24న స్ట్రీమింగ్ కానుంది.

## ప్రపంచ కప్
# మనదే పక్కా
## – రజనీకాంత్



ఐసీసీ వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ఆదివారం (నవంబర్ 19) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్ ఆస్ట్రేలియా మధ్య ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఫైనల్స్ కావడంతో క్రికెట్ అభిమానులే కాదు.. అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు కూడా ఈ మ్యాచ్‌కు స్వయంగా హాజరై వీక్షించే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఫైనల్స్‌పై తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ వంత శాతం గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

బుధవారం భారత్ ? న్యూజిలాండ్ మధ్య జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌ను రజినీకాంత్ వాంఖడే స్టేడియంలో స్వయంగా కుటుంబ సమేతంగా వీక్షించిన విషయం తెలిసిందే. అనంతరం చెన్నై చేరుకున్న సూపర్ స్టార్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఫైనల్స్‌లో భారత్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 'న్యూజిలాండ్‌తో జరిగిన సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లో మొదట కాసేపు టెన్షన్ పడ్డాం. మొదటి గంటన్నర చాలా ఆందోళనకు గురయ్యాం. ఆ తర్వాత వరుసగా వికెట్లు పడిపోవడంతో గేమ్ మనకు అనుకూలంగా మారింది. ఈ సారి ప్రపంచకప్ మనదే. ఫైనల్స్‌లో వంద శాతం ఖచ్చితంగా భారత్ గెలుస్తుంది' అని ధీమాగా చెప్పారు.

## సంక్రాంతికి వెంకటేశ్ అభిమానులకు
# డబుల్ పండుగ

**జనవరి 13న సైంధవ్ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో వస్తున్న సైంధవ్**



టాలీవుడ్ హీరో వెంకటేశ్ టైటిల్ రోల్ పోషిస్తోన్న చిత్రం సైంధవ్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వెంకటేశ్ 75వ సినిమాగా వస్తోన్న ఈ చిత్రానికి హిట్ ఫేం శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. 2024 సంక్రాంతి కానుకగా జనవరి 13నతెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే తాజాగా సైంధవ్ ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ అందించారు. ట్రాక్‌ను నవంబర్ 21న లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. సైంధవ్ ఫస్ట్ సింగిల్ త్వరలోనే అంటూ వెంకీ అండ్ టీం చిల్ అవుట్ మూడ్‌లో ఉన్న లుక్‌ను విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా బ్యాక్‌డ్రాప్‌లో సాగే మిషన్ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో జెర్సీ ఫేం శ్రద్ధా శ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ, ఆర్య, రుహానీ శర్మ, ఆండ్రియా జెర్మియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంతో బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ టాలీవుడ్‌కు పరిచయమవుతున్నాడు.

ఇప్పటికే మేకర్స్ సైంధవ్ పాత్రలను పరిచయం చేస్తూ లాంఛ్ చేసిన వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. సైంధవ్‌లో శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞగా, రుహానీ శర్మ డాక్టర్‌గా, నవాజుద్దీన్ సిద్దిఖీ వికాస్ మాలిక్ పాత్రలో, కోలీవుడ్ యాక్టర్ ఆర్య మానస్ పాత్రలో కనిపించనున్నారు. సైంధవ్ గ్లింప్స్ వీడియో సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది. సైంధవ్ చిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్

## డీప్ ఫేక్ వీడియోలతో పలువురు హీరోయిన్లకు ఇబ్బందులు

నిన్న రష్మిక, కత్రినా , నేడు కాజోల్ డ్రెస్ ఛేంజింగ్ వీడియో ఇదిగో అంటూ నెట్టింట ఓ వీడియో వైరల్ అవుతోంది. ఇటీవల నేషనల్ క్రష్ రష్మిక మందన్నా డీప్ ఫేక్ వీడియో ఎంతగా వైరల్ అయిందో తెలిసిందే! బ్రిటీష్ ఇండియన్ విమెన్ ఇనఫ్లూయెన్సర్ జారా పటేల్ డీప్ నెక్ ధరించిన ఓ వీడియోకి ఎఐ టెక్నాలజీ ద్వారా రష్మిక ఫేస్‌ను జోడించి నెట్టింట వైరల్ చేసిన సంగతి తెలిసిందే! ఈ విషయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సినీ రాజకీయ ప్రముఖులు రష్మికకు మద్దతుగా నిలిచారు. అది మరువక ముందే కత్రీనా కైఫ్‌కు సంబంధించిన మరో వీడియో వైరల్ అయింది. తాజాగా మరో బాలీవుడ్ హీరోయిన ఎఐ టెక్నాలజీకి టార్గెట్ అయింది. ఎఐ ఆకతాయిలు కాజోల్ డీప్ ఫేక్ వీడియో క్రియేట్ చేశారు. ఇంగ్లిష్ సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ రోజీ బ్రీన్ ఈ ఏడాది జూన్ లో 'గెట్ రెడీ విత్ మి' అంటూ ఓ వీడియో పోస్ట్ చేసింది. ఆ వీడియోకు కాజోల్ ముఖాన్ని మార్ఫింగ్ చేసి 'కాజోల్ డ్రెస్ ఛేంజింగ్ వీడియో' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ కావడంతో పలువురు నెటిజన్లు కాజోల్ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎఐ టెక్నాలజీ సెలబ్రిటీలకు తీవ్ర భయాందోళనకు గురి చేస్తోందని సోషల్ మీడియాలో పోస్ట్‌లు చేస్తున్నారు. కొద్ది రోజులు క్రితం రష్మిక విషయంలో ఇదే జరిగితే.. టెక్నాలజీని ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్నారంటూ అబితాబ్ బచ్చన్ నాగచైతన్య, విజయ్ దేవరకొండ, కీర్తి సురేశ్ వంటి స్టార్లు స్పందించి, ఇలాంటి చర్యలకు పాల్పడేవారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఐటీ శాఖ కూడా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

# అది నా చిన్నప్పటి కల : శ్రీలీల

టాలీవుడ్‌లో వరుస చిత్రాలతో దూసుకెళ్తుంది శ్రీలీల. ఓ పక్క టాప్ హీరోలతో సినిమాలు చేస్తూనే ఎంబీబీఎస్ కూడా చదువుతోంది. గత నెల 'భగవంత కేసరి' చిత్రంలో విజ్జి పాపగా అలరించిన శ్రీలీల ఈ నెల 'ఆదికేశవ' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించనుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు చెప్పింది. ఎంబీబీఎస్ చదవడం గురించి తెలిపింది. "డాక్టర్ కావాలన్నది చిన్నప్పటి కల. డాక్టర్ అవుతానని ఇంట్లో వాళ్లకు మాటిచ్చా. ఆ మాట నిలబెట్టుకుంటా. నటిగా ఉంటూనే ఎంబీబీఎస్ పూర్తి చేసేందుకు రెడీ అవుతున్నా. నటిగా ప్రేక్షకులను అలరించటాన్ని, వేలమంది అభిమానుల అభిమానాన్ని పొందటాన్ని అదృష్టంగా భావిస్తున్నా. దాంతోపాటు డాక్టర్ కావడం అనేది నా తొలి ప్రాధాన్యం. అయితే నా ఒపీనియన్ ప్రకారం.. ప్రతి అమ్మాయికి వృత్తిపరంగా అలాంటి బ్యాకప్ తప్పక ఉండాలి. నటిగా నా అభినయంతో.. లేదంటే వైద్యురాలిగా చికిత్స అందించడం ద్వారా ప్రజల స్వాంతన ఇవ్వాలనుకుంటున్నా" అని తెలిపారు. ప్రస్తుతం 'ఆదికేశవ', 'గుంటూరు కారం', 'ఉస్తాద్ భగతసింగ్', 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్' సినిమాల్లో నటిస్తున్నారు. వైష్ణవ్ తేజ్ హీరోగా నటించిన 'ఆదికేశవ' నవంబర్ 24న విడుదల కానుంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రానికి శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడు.



# మొదటి పది నిమిషాలు ఫ్రీ

యానిమల్ సినిమాను డిసెంబర్ 1న పాన్ ఇండియా లెవల్లో హిందీ, తెలుగు, తమిళ,మళయాళం భాషల్లోనూ విడుదల చేయనున్నారు. ఈక్రమంలో ఇప్పటికే విడుదలైన పాటలు, ట్రైలర్ ప్రేక్షకులను థ్రిల్‌కు గురి చేయగా అవి ఓ అంచనా వేయలేకుండా సినిమాలో సమ్‌థింగ్ ఉందనేలా ఉండడంతో సినీ అభిమానుల్లో క్యూరియాసిటీని మరింత పెంచాయి. అయితే సినిమా విడుదలకు ఇంకా 25 రోజుల సమయం ఉన్నప్పటికీ అప్పుడే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలై టికెట్స్‌కు డిమాండ్ పెరిగింది. ఇటీవలే తెలుగులో ఫేమస్ షో అయిన బాలకృష్ణ అన్ స్టాపబుల్‌లో పాల్గొని సినిమా ప్రమోషన్స్ కూడా చేశారు. ఇదిలాఉండగా ఇప్పుడు ఈ యానిమల్ సినిమా విషయంలో రెండు కీలక అప్డేట్స్ సోషల్‌మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. థియేటర్లలో రిలీజ్‌కు ముందే సినిమాలోని మొదటి పది నిమిషాలను విడుదల చేయాలని ఆ చిత్ర యూనిట్ ఆలోచిస్తున్నదని వార్తలువస్తున్నాయి. అయితే గతంలో బాహుబలి వంటి ఒకటి రెండు సినిమాలు కూడా తమ చిత్రంలోని మొదటి పది నిమిషాలను సినిమా విడుదలకు ముందే అన్‌లైన్‌లో విడుదల చేశారు. ఇప్పుడు అదే ఫార్ములాను ఈ యానిమల్ చిత్ర బృందం చేస్తున్నదని సమాచారం. ఇక సినిమా నిడివి విషయంలోనూ కొన్ని వార్తలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. సినిమా నిడివి 200 నిమిషాలు ఉంటుందని అంటే దాదాపు 3గంటల 20నిమిషాలు ఉండనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలన్నింటిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. ఇక ఈ సినిమాలో అనీల్ కపూర్, బాబీడియోల్ వంటి స్టార్స్ నటిస్తున్నారు. ఈ సినిమా అనంతరం సందీప్ రెడ్డి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో ఓ సినిమా చేయనున్నాడు.



# 73ట్రైలర్‌తో రీ-సౌండ్ క్రియేట్ చేస్తోన్న'సౌండ్ పార్టీ



ఇటీవల కాలంలో ట్రైలర్, సాంగ్స్ సినిమా సక్సెస్ ని ముందే చెప్పే స్తున్నాయి. అలాంటి హిట్ సాంగ్స్ తో ఇప్పటికే టాలీవుడ్ లో మంచి బజ్ క్రియేట్ చేసిన 'సౌండ్ పార్టీ' చిత్రం ట్రైలర్ గురువారం విడుదలైంది. రెండున్నర నిమిషాల నిడివిగల ఈ ట్రైలర్ మొదటి నుండి ఎండింగ్ వరకు అదిరిపోయే పంచు డైలాగ్స్ తో ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా హీరో వీజే సన్నీ, శివన్నారాయణ కు మధ్య వచ్చే డైలాగ్స్ క్రేజీ గా ఉంటూ యూత్ ని ఎట్రాక్ట్ చేస్తున్నాయి. అందుకు మచ్చుతునకే "ప్రస్తుతం యూత్ అంతా జియో , ఓయో మీదే నడుస్తోంది అంటూ శివన్నారాయణ చెప్పిన డైలాగ్. వీరితో పాటు ఇందులో సప్తగిరి, థర్టీ ఇయర్స్ పృధ్వీ ఇంకా ప్రస్తుతం టాలీవుడ్ లో మంచి కమెడియన్స్ పేరు తెచ్చుకున్న వాళ్లంతా ఈ చిత్రంలో కనిపిస్తున్నారు. మోహిత్ రెహమానికి మ్యూజిక్ , శ్రీనివాస రెడ్డి సినిమాటోగ్రఫీ బాగా కుదిరినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ప్రస్తుతం ఫ్యామిలీ అండ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు ..ఇవ్వన్నీ దృష్టిలో పెట్టుకుని దర్శకుడు సింగిల్ లైన్ పంచ్ డైలాగ్స్ తో, మంచి కాస్టింగ్స్ తో అన్ని వర్గాల ప్రేక్షకులను టార్గెట్ చేస్తూ సౌండ్ పార్టీ చిత్రాన్ని ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తీర్చి దిద్దినట్లు ట్రైలర్ చెప్పకనే చెబుతోంది. ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం-1గా రూపొందిన 'సౌండ్ పార్టీ' చిత్రంలో వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. జయ శంకర్ సమర్పణ. సంజయ్ శేరి దర్శకుడు. ఇప్పటికే సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు రేకెత్తించిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న గ్రాండ్ గా థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది.

# ఈ పేటకు నేనే మేస్త్రి

## - అంబర్ పేటలో కాంగ్రెస్ పార్టీ జోరు
## - సిటీ కాంగ్రెస్ గెలిచే తొలి సీటు అంబర్ పేట
## - భారీ మెజారిటీతో గెలుస్తానని రోహిన్ రెడ్డి ధీమా



**అంబర్ పేట ( ప్రశ్న న్యూస్ )** తెలంగాణలో నవంబర్ 30న పోలింగ్ నేపథ్యంలో అభ్యర్థులు , రాజకీయ పార్టీలు ప్రచారం స్పీడ్ పెంచాయి. అంబర్పేట నియోజకవర్గం లో కాంగ్రెస్ ను గెలిపించి తీరతామని కార్యకర్తలు నాయకులు చిత్తశుద్ధితో ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థి రోహిన్ రెడ్డి ఈసారి అంబర్పేట నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### గ్రేటర్ హైదరాబాద్ లో తొలి సీట్ ఇదే..

ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ గెలిచే తొలి అసెంబ్లీ సీట్ అంబర్ పేట అని రోహిన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తాను గత కొన్నాళ్లుగా హైదరాబాద్ ప్రజల కోసం కాంగ్రెస్ కండువా కప్పుకుని పని చేశాను అని చెప్పారు. సామాజిక సేవ చేయడం తనకు ఇష్టమని ఆయన తెలిపారు. అంబర్ పేట నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకొచ్చి పెద్ద ఎత్తున డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ సర్కారు వస్తే అంబర్ పేటకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవసరమని అన్ని పనులు దగ్గరుండి చేయిస్తామని హామీ ఇచ్చారు.నియోజకవర్గ పరిధిలో ఎక్కువగా ఉన్న గంగపుత్ర, గౌడ్ , ముదిరాజ్ , యాదవ్ , పెరిక ఓట్లను సాధిస్తామని , ఈ మేరకు బీసీల సాధికారత కోసం కృషి చేస్తామన్నారు. ఇప్పటికే దళిత , గిరిజనుల, మైనారిటీ కోసం కాంగ్రెస్ ఎన్నో పథకాలు తెచ్చిందని , మరోసారి కాంగ్రెస్ హయాంలో ఈ సామాజిక వర్గాలకు పెద్ద ఎత్తున నిధులు అందిస్తామని చెప్పుకొచ్చారు.

### కాంగ్రెస్ ప్రభుత్వంలో రోహిన్ రెడ్డికి మంత్రి పదవి..

తెలంగాణ కాంగ్రెస్ అధిష్టానానికి , టిపిసిసి నాయకత్వానికి అత్యంత సన్నిహితంగా ఉండే రోహిన్ రెడ్డి , మంత్రి అయ్యే అవకాశం ఉంది. అధికార పార్టీ అభ్యర్థి కాలేరు వెంకటేష్ , కిషన్ రెడ్డి పై విజయం సాధించినా ఆశించిన మేర పని చేయలేకపోయారని అన్నారు. తమ ప్రభుత్వం వస్తే పేదలకు స్వర్ణ యుగంగా మారుతుందన్నారు.

# చిదంబరం స్పందన
# చాలా ఆలస్యమైంది

## - హంతకుడే సంతాపం తెలిపినట్లుంది
## - చిదంబరం మాట్లాడిన తీరు దారుణం
## - యువత ఆత్మబలిదానాలకు కాంగ్రెస్ దే బాధ్యత
## - చిదంబరం వ్యాఖ్యలపై కేటీఆర్, హరీశ్ రావు విమర్శలు



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ ):** తెలంగాణ ఉద్యమంలో కొందరు ఈ నేల కోసం ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని.. ఆ ఆత్మహత్యలకు అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయడమే కారణమని, కాంగ్రెస్‌దే బాధ్యత అని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని కాంగ్రెస్ మాజీ మంత్రి చిదంబరం వ్యాఖ్యానించారు. కేసీఆర్ సీఎం అయిన తరవాత ఈ ప్రభుత్వ పాలనలో నాలుగు వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. ఈ ఆత్మహత్యలకు బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. చిదంబరం వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మంత్రులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు . కాంగ్రెస్ నేత చిదంబరం మాట్లాడిన తీరు చూస్తుంటే.. హంతకుడే సంతాపం తెలిపినట్లుగా ఉందని మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు విమర్శించారు. తెలంగాణపై ప్రకటన చేసిన తర్వాత.. దాన్ని వెనక్కి తీసుకున్న ఫలితంగానే ఉద్యమంలో యువకులు బలిదానం చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో చాలా మంది ప్రాణాలు కోల్పోయినందుకు బాధగా ఉందన్న చిదంబరం వ్యాఖ్యలపై కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు.

# కరెంట్ తీగలు పట్టుకుంటారా



**అదిలాబాద్ ( ప్రశ్న న్యూస్ ):** కేసీఆర్ 24 గంటలు కరెంట్ ఇస్తుంటే లేదు అంటున్నారు.. రేవంత్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు విద్యుత్ వైర్లు పట్టుకోవాలని మంత్రి కేటీఆర్ సూచించారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల ప్రచారంలో భాగంగా.. రేవంత్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు విద్యుత్ వైర్లు పట్టుకోవాలని తెలిపారు. ప్రతీ రాత్రి అనాడు జాగరమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులకు జాగారమే అని కీలక వ్యాఖ్యలు చేశారు. కరెంట్ కావాలా కాంగ్రెస్ కావాలా ఆలోచించండి అని తెలిపారు. రైతు బంధు ఎవ్వరైనా ఆలోచన చేశారా? అని ప్రశ్నించారు. రైతు గుండె దైర్యంతో, రైతు బంధు వస్తుంది అనే ధీమాతో రైతులు ఉన్నారని అన్నారు. మంచిర్యాలకు మెడికల్ కాలేజీ తెచ్చింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. ఐటి హబ్ కావాలా పేకాట క్లబ్ కావాలా? అని ప్రశ్నించారు. స్కీంలు కావాలంటే కారుకు స్కాంలు కావాలంటే కాంగ్రెస్ కి వేయండని తెలిపారు. రాబందుల చేతుల్లో పడి చావండని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.మరోవైపు సిద్దిపేట జిల్లాలో మంత్రి హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. రేవంత్ ది వ్యవసాయం చేసిన మొఖమేనా? అని ప్రశ్నించారు. గజ్వేల్ లో కాంగ్రెస్ అభ్యర్థి పత్తా లేదని వ్యంగాస్త్రం వేశారు. సిద్దిపేటలో నాకు లక్ష మెజారిటీ ఇచ్చారని అన్నారు. గజ్వేల్ లో పెద్ద సారు కేసీఆర్ కి నాకంటే ఎక్కువ మెజారిటీ ఇవ్వాలన్నారు. బూతులు మాట్లాడే నాయకులకు పోలింగ్ బూత్ లో మీ ఓట్లతో సమాధానాలు ఇవ్వండి అని మంత్రి అన్నారు. పెద్ద మనిషిని పట్టుకుని ఒకటే బూతులు తిడుతున్నారని అన్నారు. కటిక వేస్తే వచ్చే కరెంట్ కావాలా..? కటిక చీకట్ల కాంగ్రెస్ కరెంట్ కావాలా..అని ప్రశ్నించారు. కర్ణాటక లో కాంగ్రెస్ వచ్చాక మూడు గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదన్నారు. రేవంత్ రెడ్డి 10ఊఖ మోటర్ కొనాలి అంటున్నారని తెలిపారు. రేవంత్ ది వ్యవసాయం చేసిన మొఖమేనా? అని ప్రశ్నించారు. పొరపాటున కాంగ్రెస్ కి ఓటేస్తే మూడు గంటల కరెంట్ వస్తుందని అన్నారు.వ్యవసాయం చేసే మొహమా...సిద్దిపేట జిల్లాలో మంత్రి హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. రేవంత్ ది వ్యవసాయం చేసిన మొఖమేనా? అని ప్రశ్నించారు. గజ్వేల్ లో కాంగ్రెస్ అభ్యర్థి పత్తా లేదని వ్యంగాస్త్రం వేశారు. సిద్దిపేటలో నాకు లక్ష మెజారిటీ ఇచ్చారని అన్నారు. గజ్వేల్ లో పెద్ద సారు కేసీఆర్ కి నాకంటే ఎక్కువ మెజారిటీ ఇవ్వాలన్నారు. బూతులు మాట్లాడే నాయకులకు పోలింగ్ బూత్ లో మీ ఓట్లతో సమాధానాలు ఇవ్వండి అని మంత్రి అన్నారు. పెద్ద మనిషిని పట్టుకుని ఒకటే బూతులు తిడుతున్నారని అన్నారు. కటిక వేస్తే వచ్చే కరెంట్ కావాలా..? కటిక చీకట్ల కాంగ్రెస్ కరెంట్ కావాలా..?అని ప్రశ్నించారు. కర్ణాటక లో కాంగ్రెస్ వచ్చాక మూడు గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదన్నారు. రేవంత్ రెడ్డి 10ఊఖ మోటర్ కొనాలి అంటున్నారని తెలిపారు.

# కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య
# రసవత్తర పోరు

## - కాంగ్రెస్ కంచుకోటలో కాలర్ ఎగిరేసేది ఎవరు.?
## - అసెంబ్లీ బరిలో అదృష్టం పరీక్షించుకుంటున్న అభ్యర్థులు
## - ప్రజాదరణను నమ్ముకున్న కాంగ్రెస్
## - కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్న సర్వేల అంచనాలు
## - మంథనిలో రాజయోగం ఎవరిది.?

**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య రసవత్తర పోరు సాగుతోంది. కాంగ్రెస్ కంచుకోటగా ముద్రపడ్డ మంథనిలో కాలర్ ఎవరెగరేస్తారో లేదో అన్న చర్చ సర్వత్ర ఆసక్తి రేపుతోంది. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ఏ ఇద్దరు కలిసిన అన్న ఎవరు గెలుస్తారే అనే మాటలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ బరిలో సర్వశక్తులు ఒడ్డీ అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకుంటున్నారు. ప్రజాధరణను నమ్ముకొని కాంగ్రెస్, క్యాడర్ ను బహుజన వాదాన్ని నమ్ముకుని టిఆర్ఎస్ ముమ్మర ప్రచారం చేస్తున్నాయి. అయితే ఈ మధ్య సర్వేలు నిర్వహించిన కొన్ని సంస్థల అంచనాల ఫలితాలు కాంగ్రెస్ వైపే మొగ్గ ఉన్నట్లు వెల్లడిస్తున్నాయి. సర్వే ఫలితాల్లో వచ్చిన ఫలితాలు నిజమవుతాయా లేదా అనేది పక్కన పెడితే అభ్యర్థుల గెలుపోటముల గురించి ప్రజల్లో చర్చ మొదలయింది. అయితే ఈసారి గెలుపును ఛాలెంజ్ గా తీసుకున్న అభ్యర్థులు ఖర్చుకు వెనకాడకుండా ప్రచారంలో ముందుకు పోతున్నారు. ప్రస్తుతం మంథనిలో ఎన్నికలవేళ ఫలానా వారు గెలుస్తారని చెప్పలేని అస్పష్టమైన పరిస్థితి నెలకొని ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని మీడియా సంస్థలు, ప్రసార సాధనాల ద్వారా ప్రచారం జరుగుతుండడంతో ఓటర్లు పునరాలోచనలో పడ్డారు. ఓటు వ్యర్థం కాకుండా గెలిచే అభ్యర్థికే ఓటు వేయాలనే విషయంలో తర్జనభజన పడి ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఓటర్లు తమ మనో గతాన్ని వెల్లడించడంలో దాటవేత వైఖరిని అవలంబిస్తున్నారు. ఈ క్రమంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నేతలు కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా.? అప్పుడు ఎట్లుండే తెలంగాణ, ఇప్పుడు ఎట్లా అయింది తెలంగాణ అంటూ ప్రజలను మచ్చిక చేసుకునే పనిలో ఉన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి ఆరు నూరైనా గెలిచి తీరాలనే పట్టుదలతో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎందరు పోటీలో ఉన్న గెలుపు తనదే అనే ధీమాతో ఉన్నారు. బిజెపి బిఎస్పి అభ్యర్థులు ప్రధాన పార్టీల అభ్యర్థులకు ధీటుగా ప్రచారం చేస్తూ ప్రజల వద్దకు వెళుతున్నారు. అభ్యర్థులు తెల్లవారు మూడు గంటల వరకు గ్రామాల్లో, మండలాల్లో పర్యటిస్తున్నారంటే పోటీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈనెల 30న జరిగే పోలింగ్ లో ఓటర్లు ఎవరిని ఆశీర్వదిస్తారో, డిసెంబర్ 3న ఎవరికి పట్టం కట్టి గెలిపిస్తారో వేచి చూడాలి.

# సనత్ నగర్ కోట నీలిమదేనా.?

## - తొలిసారిగా బరిలోకి దిగిన నీలిమ
## - మహిళా అభ్యర్థిగా రాజకీయ రంగంలో జోరు
## - ఉన్నత విద్యావంతురాలిగా పేరు గాంచిన కాంగ్రెస్ అభ్యర్థి
## - గెలిస్తే గ్రేటర్ కాంగ్రెస్ కోటలో మంత్రి పదవి



**సనత్ నగర్ ( ప్రజా న్యూస్ )** గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ తరుపున సికింద్రాబాద్ లోకసభ పరిధిలోని సనత్ నగర్ అభ్యర్థిగా డా.కోట నీలిమ ప్రచారంలో ముందున్నారు. ఈసారి ఎలాగైనా గెలవాలని పట్టు బిగిస్తున్నారు ఇదే కాకుండా సనత్ నగర్ నియోజకవర్గం ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ కంచుకోట తిరిగి జెండా ఎగిరేయాలని కోట నీలిమ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

### ఏఐసిసి నాయకురాలు నీలిమ..

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రతినిధిగా ఉన్న కోట నీలిమ సనత్ నగర్ ప్రజలకు సేవ చేసేందుకు ఈసారి పార్టీ అవకాశం ఇచ్చింది. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ లోని రాజకీయ క్షేత్రంలో దూసుకెళ్తోంది. వెనుకబడిన నియోజకవర్గం సనత్ నగర్ ను అభివృద్ధి వైపు నడిపిస్తూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలను మరింత అందే విధంగా చొరవ తీసుకుంటామని నీలిమ అంటున్నారు.

### తొలి విడత ప్రచారం పూర్తి..

ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లో నీలిమ తొలి విడత ప్రచారం పూర్తి చేశారు. ఎన్నికల గడువు సమీపిస్తున్న క్రమంలో మరోసారి నియోజకవర్గంలో విస్తృత పర్యటనలు చేయనున్నారు.

### బస్తీ బస్తీలో పర్యటిస్తున్న నీలిమ..

### సనత్ నగర్ పరిధిలోని అన్ని బస్తీల్లో పేదల నుంచి పెద్దల వరకు అన్ని వర్గాల ప్రజలను కలుస్తున్నారు.

### కాంగ్రెస్ 6 గ్యారంటీ స్కీములపై అవగాహన..

ఇందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అమలు అయ్యే 6 గ్యారంటీ స్కీములు గురించి చెబుతున్నారు. ప్రత్యేకంగా మహిళలకు రూ.2500 పెన్షన్ , విద్యార్థినులకు స్కూటర్ , పూర్తి ఫీజు రియంబర్స్ మెంట్ , విదేశీ విద్య , వైద్యానికి పెద్ద పీట , బీమా పథకం , మహిళలకు ఉచిత బస్ , 500 కే వంట గ్యాస్ సిలిండర్ , ప్రతి మండలానికి అంతర్జాతీయ పాఠశాల లాంటి పథకాలు అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తున్నారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ , బీసీ , మైనారిటీతో పాటు అగ్రవర్ణ పేదలను కాంగ్రెస్ వైపు మల్లిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు.






Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588